## ఐటీఐలు ఆత్మ నిర్భర్ భారత్ వర్క్‌షాప్‌లు

రూ.60వేల కోట్లతో 1,000 కేంద్రాలను ఆధునికీకరిస్తున్నాం

పీఎం సేతు ప్రారంభోత్సవంలో ప్రధాని వెల్లడి

మోదీ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న నలుగురు తెలుగమ్మాయిలు



2లో..



APTEL 2009/31957

NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com


## టీడీఆర్ స్కామ్‌లో కాంగ్రెస్ గద్దలు
## తెలంగాణ బీఆర్ఎస్ నేత కేటీఆర్



టీడీ ఆర్ స్కామ్‌పై కాంగ్రెస్ పై కేటీఆర్ సంచలన ఆరోపణలు?

టీడీఆర్‌లు దొరక్క రియల్ ఎస్టేట్ మరింత పతనం.

జీహెచ్ఎంసీలో టీడీఆర్ జారీ నిలిపి, వేల కోట్ల దందా జరుగుతోంది

(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త):హైదరాబాద్‌లో టీడీ ఆర్ స్కామ్ పై కాంగ్రెస్ పై కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. జీహెచ్ఎంసీలో టీడీఆర్ జారీ నిలిపి, వేల కోట్ల దందా జరుగుతుందని తెలిపారు.అసలే డిమాండ్ లేక మూల్గుతున్న హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగాన్ని కాంగ్రెస్ నేతలు తమ అవినీతితో ఉన్న ఊపిరి తీస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. నగరంలో

-మిగతా 2లో


తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | ఆదివారం, 5 అక్టోబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 38 | పేజీలు 1 2 | వెల : 5/-


## చలాన్లపై నిర్లక్ష్యం
# చెల్లదిక

### ఐదుకి మించి ఉంటే లైసెన్సు రద్దు!

### 45 రోజుల్లోగా చెల్లించకపోతే వాహనం స్వాధీనానికి అవకాశం

### కేంద్ర రవాణా ముసాయిదా ప్రకటన విడుదల



**హైదరాబాద్,నీలగిరివార్త:** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనల విషయంలో నిర్లక్ష్యంవహిస్తే ఇకపై తగిన మూల్యం చెల్లించక తప్పదు. చలాన్ పడితే.. పోలీసులు ఆపినప్పుడు చూద్దాంలే అనుకుంటే కుదరదు. ఇక నుంచి 45 రోజుల్లోగా కట్టేయాలి లేదా మీ తప్పేమీ లేకుంటే అప్పీల్ చేసుకోవాలి. అంతకుమించి ఆలస్యం చేస్తే... మీ బండిని అధికారులు స్వాధీనం చేసుకోవచ్చు.. డ్రైవింగ్ లైసెన్సు రెన్యువల్ కాకపోవచ్చు.. ఐదుకి మించి చలాన్లు ఉంటే ఏకంగా లైసెన్సే రద్దవ్వచ్చు. సెంట్రల్ మోటారు వెహికిల్స్ రూల్స్-1989లో కేంద్ర రవాణాశాఖ ఈ కీలక సవరణలను ప్రతిపాదించింది. గతంలో చలాన్లపై చర్యల అంశం సవివరంగా లేకపోవడంతో కొత్తగా పలు కఠిన నిబంధనల్ని కేంద్ర రవాణాశాఖ తీసుకొచ్చింది. ఈ మేరకు డ్రాఫ్ట్ రూల్స్ నోటిఫికేషన్‌ను తాజాగా విడుదల చేసింది. చలాన్ల జారీ, చెల్లింపు, అప్పీల్ చేయడం వంటి అంశాలను డిజిటల్ మానిటరింగ్, ఆటోమేషన్ ఆధారంగా వేగవంతం చేయాలని తెలిపింది. నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనదారుకు సంబంధిత అధికారులు మూడురోజుల్లోగా ఎలక్ట్రానిక్ రూపంలో నోటీసు జారీ చేయాలని, ఫిజికల్ రూపంలో 15 రోజుల్లోగా నోటీసు పంపాలని స్పష్టం చేసింది.

**అభ్యంతరాల స్వీకరణ**

ముసాయిదా నిబంధనలపై అభ్యంతరాలు,

-మిగతా 2లో

## ప్రయాణికులకు TGSRTC బిగ్ షాక్..
### బస్సు ఛార్జీల పెంపు!



హైదరాబాద్: తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్థిక భారం మోయలేని తరుణంలో.. జంట నగరాల్లో ఆర్టీసీ బస్సు ఛార్జీలను పెంచాలని నిర్ణయించుకుంది. పెరిగిన ఈ ఛార్జీలు సోమవారం నుంచి అమల్లోకి రానున్నట్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. సిటీ బస్సుల్లో సోమవారం (అక్టోబర్ 6వ తేదీ నుంచి) పెంచిన ఛార్జీలను.. అదనపు చార్జీల రూపంలో వసూలు చేయనున్నారు. మొదటి మూడు స్టేజీల వరకు రూ.5 పెంపు, నాలుగో స్టేజ్ నుంచి రూ.10 పెంపు వర్తించనుంది. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఈ-ఆర్డినరీ, ఈ-ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఈ పెంచిన ఛార్జీలు వసూలు చేస్తారు. అలాగే.. మెట్రో డీలక్స్, ఈ-మెట్రో, ఏసీ సర్వీసుల్లో మొదటి స్టేజీకి రూ.5, రెండో స్టేజీ నుంచి రూ.10 అదనపు ఛార్జీ వసూలు చేస్తారు. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో నడిచే అన్ని

-మిగతా 2లో







# రేవంత్, పీకే మధ్య ఎక్కడ చెడింది?

### ప్రశాంత్ కిశోర్ షార్ట్ కట్‌లో పీకే

- ప్రశాంత్ కిశోర్ అంత పెద్ద శపథం ఎందుకు చేస్తున్నట్లు?
- పీకే వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్?
- నేషనల్ పాలిటిక్స్‌తో పాటు తెలుగు స్టేట్స్‌లోనూ చాలా పాపులర్?
- ఎన్నికల గెలిచే వ్యూహాలను అమలు చేసే స్ట్రాటజిస్ట్ ప్రశాంత్ కిశోర్
- రేవంత్ ఈసారి ఎన్నికల్లో గెలవడని కరాఖండిగా చెబుతున్న పీకే?
- పీకే వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్?
- సీఎంలలో రేవంత్‌కు కాస్త నేషనల్ ఎక్స్‌పోజర్అందుకే రేవంత్ టార్గెట్?
- పీకే బీఆర్ఎస్‌కు, పొలిటికల్ స్ట్రాటజిస్ట్‌గా పనిచేస్తారని ప్రచారం?
- రేవంత్ మూరు□డు.బిహార్ కాంగ్రెస్ నేత కన్హయ్యకుమార్ వ్యాఖ్యలు?

**ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త:** ప్రశాంత్ కిశోర్ షార్ట్ కట్‌లో పీకే. ఈ పేరు నేషనల్ పాలిటిక్స్‌తో పాటు తెలుగుస్టేట్స్‌లోనూ చాలా పాపులర్. పబ్లిక్ పల్స్‌కు దగ్గట్లుగా రాజకీయ పార్టీల అధినేతకు డైరెక్షన్స్ ఇస్తూ ఎన్నికల గెలిచే వ్యూహాలను అమలు చేసే స్ట్రాటజిస్టే ప్రశాంత్ కిశోర్. గతంలో ఏపీలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి తమిళనాడులో స్టాలిన్‌కు పొలిటికల్ స్ట్రాటజిస్ట్‌గా సలహాలు, సూచనలు అందించి అధికారంలోకి వచ్చేందుకు సజీషన్స్ ఇచ్చారు. రాజకీయ వ్యూహకర్తగా ఉన్న ప్రశాంత్ కిశోర్ బీహార్ వాసి. ఇప్పుడాయన జన్ సురాజ్ పార్టీ అధినేత కూడా! త్వరలో జరగబోయే బిహార్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు రెడీ అవుతున్నారు. సరిగ్గా ఇదే టైమ్‌లో సీఎం రేవంత్ టార్గెట్‌గా వరుసగా స్టేట్‌మెంట్స్ ఇస్తున్నారు ప్రశాంత్‌కిశోర్. ఏకంగా తెలంగాణకు వచ్చి రేవంత్‌ను ఓడించి తీరుతానని కంకణం కట్టుకున్నారు. బీజేపీ, టీడీపీ ఇలా అన్ని పార్టీలు తిరిగి అతి కష్టం మీద ఒకసారి ముఖ్యమంత్రి అయ్యాడని రేవంత్ మీద

-మిగతా 2లో

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో
# తిరోగమనంలో వైద్యం

### మాజీ మంత్రి హరీశ్‌రావు

ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని పట్టించుకోవడంలేదు

పార్టీ నేతలతో కలసి కొత్తపేట టిమ్స్ నిర్మాణం పరిశీలించిన హరీశ్

**హైదరాబాద్,అక్షరగళం):** కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం తిరోగమనంలో ఉందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్ పాలనలో తాము ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలను 30 నుంచి 70 శాతానికి పెంచితే నేటి రేవంత్ సర్కార్‌లో అది 55 శాతానికి పడిపోయిందని విమర్శించారు. మాజీ మంత్రి

-మిగతా 2లో



## 'స్థానిక' రిజర్వేషన్లపై సుప్రీం కోర్టులో సవాల్



తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించరాదన్న సర్వోన్నత న్యాయస్థానం తీర్పునకు ఇది విరుద్ధమని పేర్కొంటూ దాఖలు చేసిన ఈ పిటిషన్ సోమవారం విచారణకు రానుంది. తెలంగాణలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయనుందని, ఇది సుప్రీంకోర్టు నిర్దేశించిన 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఉల్లంఘించడమేనని వంగ గోపాల్‌రెడ్డి అనే వ్యక్తి సుప్రీంకోర్టులో సెప్టెంబర్ 29న పిటిషన్ దాఖలు చేశారు.అంతేగాక స్థానిక ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను గోపాల్‌రెడ్డి సవాల్ చేశారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఏ వర్గానికి కేటాయించే రిజర్వేషన్లు అయినా మొత్తం 50 శాతానికి మించకూడదని, కానీ తెలంగాణ ప్రభుత్వం ఈ నిబంధనను అతిక్రమిస్తోందని పిటిషన్‌లో ఆయన ఆరోపించారు. ఈ పిటిషన్‌ను సోమవారం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం విచారించనుంది. దీంతో ఈ విచారణపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై బీజేపీ
# ప్రత్యేక ఫోకస్!



- అభ్యర్థి ఎంపిక కోసం త్రిసభ్య కమిటీ టికెట్ రేసులో ఆ ముగ్గురు?
- బీజేపీ ఛీఫ్ రాంచందర్‌రావు
- కమిటీ సభ్యులకు ఆదేశం
- బీజేపీ టికెట్ రేసులో ప్రధానంగా వినిపిస్తున్న పేర్లు?

**ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై బీజేపీ కసరత్తు మొదలు పెట్టేసింది. జూబ్లీహిల్స్ స్థానానికి అభ్యర్థి ఎంపిక కోసం ముగ్గురు సభ్యులతో కమిటీ వేసింది. మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, మాజీ ఎంపీ రాములు, అడ్వకేట్ కోమల ఆంజనేయులుతో త్రిసభ్య కమిటీ వేసింది బీజేపీ. ఇక జూబ్లీహిల్స్‌లో అభిప్రాయ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కమిటీ సభ్యులకు ఆదేశించారు. ఈ నెల మొదటివారంలో జూబ్లీహిల్స్ ఎన్నికల షెడ్యూల్ విడుదల అవుతుందన్న వార్తల నేపథ్యంలో అభ్యర్థి ఎంపికపై బీజేపీ పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టింది. అభ్యర్థి ఎంపికకు సంబంధించి కసరత్తు

-మిగతా 2లో

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో తిరోగమనంలో వైద్యం

-మొదటి పేజీ తరువాయి

సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్, వివేకానంద గౌడ్, చింత ప్రభాకర్‌లతో కలిసి శనివారం ఆయన ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని కొత్తపేటలో టిమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనుల ను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ తప్పుడు చర్యల వల్ల రాష్ట్ర ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. కోవిడ్ సమయంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని బీఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్‌లో హెల్త్‌సిటీ, హైదరాబాద్‌లో నాలుగు వైపులా నాలుగు మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాన్ని ప్రారంభించిందన్నారు. కొత్తపేటలో వెయ్యి పడకల ఆసుపత్రి కోసం సెల్లార్ ప్లస్ అరు అంతస్తులు నిర్మాణం చేశామని గుర్తు చేశారు. అయితే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ రెండేళ్లలో పనులు నత్తనడకన నడుస్తున్నాయని, కేవలం ఐదు అంతస్తులు మాత్రమే నిర్మాణం చేశారని విమర్శించారు. అంతేకాక తమ ప్రభుత్వం ఈ ఆసుపత్రికి 24 అంతస్తులకు అనుమతి ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 14 అంతస్తులకు కుదించిందని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ఉంటే ఇప్పటికే పనులు పూర్తయి, పేద ప్రజలకు వైద్యసేవలు అందుబాటులోకి వచ్చేవన్నారు. రాష్ట్రంలో పేద ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం, కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే దురుద్దేశంతో ఆసుపత్రుల నిర్మాణాన్ని గాలికి వదిలేసిందని హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆసుపత్రుల నిర్మాణాలను ఆరునెలల్లో పూర్తి చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తిట్లమీద ఉన్న శ్రద్ధ ఆరోగ్య కిట్లమీద లేదని విమర్శించారు. పేద ప్రజలకు ఉపయోగ పడే టిమ్స్ నిర్మాణాలను రాజకీయాల కోసం ఆపవద్దని హితవు చెప్పారు.

## చలాన్లపై నిర్లక్ష్యం చెల్లదిక

-మొదటి పేజీ తరువాయి

సూచనలు ఉంటే దిల్లీలో రహదారి రవాణా మంత్రిత్వశాఖలోని అదనపు కార్యదర్శికి పంపవచ్చని కేంద్రం స్పష్టం చేసింది. comments-morth@gov.inకు ఈ-మెయిల్ కూడా చేయొచ్చని తెలిపింది.

**కొత్త రూల్స్ ..**

- ఎంవీ(మోటారు వెహికిల్) యాక్టు కింద ఒక వాహనంపై ఐదు, అంతకంటే ఎక్కువ చలాన్లు జారీ అయితే డ్రైవింగ్ లైసెన్సును సంబంధిత అథార్టీ సస్పెండ్ చేయొచ్చు. ఇప్పటికే ఉన్న నిబంధనలూ కొనసాగుతాయి. ●ప్రస్తుతం 90 రోజుల్లోగా చలాన్ కట్టాలి. కొత్త నిబంధనల్లో చలాన్ చెల్లింపు గడువును 45 రోజులకు తగ్గించారు.
- ఆలస్యం చేస్తే.. ఆ వాహనంపై రవాణాశాఖ ఎలాంటి లావాదేవీలను అనుమతించదు. దీనివల్ల దానిని ఎవరికీ విక్రయించలేరు. లైసెన్సులో చిరునామా, పేరు మార్పుతోపాటు రెన్యువల్ కూడా కుదరదు.
- చలాన్ కట్టకపోతే వాహనాన్ని స్వాధీనం చేసుకునే అధికారం పోలీసులకు ఉంటుంది. ప్రస్తుతం చలాన్లు వాహన యజమాని పేరుతో జారీ అవుతున్నాయి. ఇకపై ఆ సమయంలో యజమాని వాహనం నడపలేదని నిరూపిస్తే.. డ్రైవింగ్ చేసిన వ్యక్తిని బాధ్యుడిని చేస్తారు.

### అమెరికాలో దుండగుడి కాల్పులు...

## హైదరాబాద్ విద్యార్థి చంద్రశేఖర్ మృతి

### సిఎం రేవంత్ దిగ్భ్రాంతి..హరీష్ రావు పరామర్శ

**హైదరాబాద్:** అమెరికాలో దారు ణం చోటుచేసుకుంది. టెక్సాస్ రాష్ట్రం డల్లాస్‌లో జరిగిన కాల్పు ల్లో తెలుగు వ్యక్తి ప్రాణాలు కోల్పో యాడు. గురువారం రాత్రి ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీ సులు తెలిపిన వివరాల మేరకు.. హైదరాబాద్, మీర్‌పేట్ టీచర్స్ కాలనీకి చెందిన 35 ఏళ్ల పోలె చంద్రశేఖర్ కొన్నేళ్ల క్రితం అమెరి కా వెళ్లాడు. డల్లాస్‌లోని ఓ గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్‌లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం రాత్రి అతడు డ్యూటీలో ఉండగా ఊహించని దారుణం జరిగింది. ఓ వ్యక్తి అకస్మాత్తుగా చంద్రశేఖర్‌పై కాల్పులకు తెగబడ్డాడు. బుల్లెట్ గాయాల కారణంగా చంద్రశేఖర్ చనిపోయాడు. నల్లజాతీయుడు వచ్చి విచక్షణారహితంగా కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చంద్రశేఖర్ మృతితో ఎల్బీనగర్ పరిధిలోని బీఎన్ రెడ్డి నగర్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటన తెలుసుకున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఎల్బీనగర్ పరిధిలోని బీఎన్ రెడ్డి నగర్‌కు చెందిన పోలే చంద్రశేఖర్ 2023లో బీడీఎస్ పూర్తి చేసి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లాడు.బీఎన్‌రెడ్డి నగర్‌లో ఉన్న బాధిత కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో కలిసి మాజీమంత్రి హరీశ్‌రావు పరామర్శించారు.

## కాళేశ్వరంలో కీలకమైనమేడిగడ్డ పునరుద్ధరణపై చిగురించిన ఆశలు

### తెలంగాణ ప్రజల్లో భరోసా నింపుతూ శుభసంకేతం పంపిన ప్రభుత్వం

**ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త:** కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ పునరుద్ధరణపై ఆశలు చిగురిస్తున్నాయి. మేడిగడ్డ కుంగుబాటు, అన్నారం సుందిళ్ల బ్యారేజిలకు బుంగలు పడటంతో ఇన్నాళ్ళు ప్రాజెక్టు భవితవ్యంపై తెలంగాణ వ్యాప్తంగా అనిశ్చితి నెలకొంది. మేడిగడ్డ బ్యారేజిని పునరుద్ధరణకు రూర్కీ ఐఐటి సౌజన్యంతో సొంత డబ్బులు వెచ్చించి మరమ్మతు చేపడుతామని ఆ బ్యారేజి నిర్మాణ సంస్థ ముందుకు వచ్చినా జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ విముఖత వ్యక్తం చేసింది. బ్యారెజ్ డిజైన్ల విషయంలో సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ సీడీఎస్ తీరును కూడా జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికారసంస్థ వ్యవహారశైలిని కూడా ఎన్డీఎస్ఏ తన తుదినివేదికలో తీవ్రంగా అభిశంసించింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చివరకు సీడీవో తోనే బ్యారేజి పునరుద్ధరణ చేయడానికి ముందుకు వచ్చినా తమకు తగినంత అనుభవంలేదని సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ చేతులు ఎత్తేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజు పునరుద్ధరణ పనులకు సంబంధించి డిజైన్లను సమకూర్చేందుకు అనుభవమున్న ఏజెన్సీల నుంచి దరఖాస్తుల స్వీకరణను ప్రభుత్వం ప్రారంభించడంతో వందలాది కోట్లతో కట్టిన నిర్మాణాలు ఇక వృధాకావని భరోసా తెలంగాణ ప్రజలలో.భరోసా నింపుతూ ఒక శుభసంకేతంను ప్రభుత్వం పంపింది. మేడిగడ్డ బరాజ్ 7వ బ్లాక్ లోని 20 పిల్లర్ రెండేళ్ళ క్రితం కుంగిపోయింది.

**పునరుద్ధరణ పనుల్లో ఏజెన్సీలను కన్సల్టెన్సీగా ఏర్పాటుకు నిర్ణయం**

దానిపై ఎన్డీఎస్ఏ ఇప్పటికే పూర్తిస్థాయి నివేదికను సమర్పించింది. అంతేకాదు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్ పటిష్టతకు చేపట్టాల్సిన తదుపరి చర్యలను ఇరిగేషన్ శాఖకు వివిధ రకాలైన సిఫారసులు చేసింది. ఎన్డీఎస్ఏ సూచనలను అనుసరిస్తూ బరాజ్ నిర్మాణంలో, పునరుద్ధరణ పనుల్లో అనుభవమున్న ఏజెన్సీలను కన్సల్టెన్సీగా ఏర్పాటు చేసుకోవాలని సర్కారు నిర్ణయించింది.

# రేవంత్, పీకే మధ్యఎక్కడ చెడింది?

-మొదటి పేజీ తరువాయి

ఓ రేంజ్‌లో ఫైర్ అవుతున్నారు పీకే.

**రేవంత్ ఈసారి ఎన్నికల్లో ొ గెలవడని కరాఖండిగా చెబుతున్న పీకే?**

ఆయన ఇంకోసారి గెలవడని కరాఖండిగా చెబుతున్నారు. బిహార్ ప్రజల డీఎన్ఏ, తెలంగాణ ప్రజల డీఎన్ఏ కంటే తక్కువ అయినప్పుడు, ఢిల్లీకి వచ్చి మూడుసార్లు తన సహాయం ఎందుకు అడిగాడని రేవంత్‌ను ఉద్దేశించి పీకే ప్రశ్న వేస్తున్నారు. గత ఎన్నికలకు ముందు రేవంత్ తన సహాయం కోరినట్లు చెప్పుకొస్తున్నారు పీకే.అయితే రేవంత్, పీకే కలిసి పనిచేయలేదు. సునీల్ కనుగోలు టీమ్ రేవంత్‌కు ఎన్నికల్లో స్ట్రాటజిస్ట్‌గా పనిచేసింది. కానీ రేవంత్‌తో పీకేకు ఎక్కడా తేడా కొట్టిందో తెలియదు కానీ ఓడించి తీరుతానని ఛాలెంజ్ చేయడం మాత్రం పొలిటికల్ హాట్ టాపిక్‌గా మారింది. అయితే కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు బిహార్ ఐఏఎస్, ఐపీఎస్‌లను ఉద్దేశించి కూడా రేవంత్ చేసిన కామెంట్స్ దుమారం లేపాయి. అంతేకాదు కేసీఆర్‌ది బీహార్ ఎన్ఏ తనది తెలంగాణ డీఎన్ఏ అన్న రేవంత్ తెలంగాణ బీహార్ డీఎన్ఏ కంటే మెరుగైందని కూడా అప్పట్లో స్టేట్‌మెంట్ ఇచ్చి రచ్చకు దారితీశారు. ఆ వ్యాఖ్యలను గుర్తు చేస్తూ బీహార్ ప్రజలను హేళన చేస్తూ మాట్లాడిన రేవంత్ తమ గడ్డపై ఎలా అడుగుపెడతాడో? చూస్తామంటూ వార్నింగ్ ఇస్తున్నారు పీకే. ప్రస్తుతం బీహార్‌లో ఎన్నికలు జరగనుండటంతో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం రేవంత్ ప్రచారం చేయనున్నారు. పైగా తెలంగాణ మోడల్ అంటూ కులగణన, ఫ్రీబస్, ఫ్రీ కరెంట్, వంటి అంశాలను బిహార్‌లో అస్త్రాలుగా వాడేందుకు సిద్ధమవుతున్నారు.

**సీఎంలలో రేవంత్‌కు కాస్త నేషనల్ ఎక్స్‌పోజర్ అందుకే రేవంత్ టార్గెట్?**

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలలో రేవంత్‌కు ఈ మధ్య కాస్త నేషనల్ ఎక్స్‌పోజర్ కూడా వచ్చింది. యంగ్ లీడర్ కావడంతో ఆయన క్యాంపెయిన్ చేస్తే కాంగ్రెస్‌కు కొంతలో కొంతైన అడ్వాంటేజ్‌గా మారే ఛాన్స్ ఉందని హస్తం పార్టీ లెక్కలు వేసుకుంటుందట. అందుకే రేవంత్ టార్గెట్‌గా పీకే బాణాలు వదులుతున్నారట. అక్కడ కాంగ్రెస్‌ను సైడ్ చేసి తాను సత్తా చాటాలనేది పీకే ప్లాన్ అంటున్నారు. రేవంత్ తమ రాష్ట్రం ప్రజలను అవమానించారని చెప్తూ లోకల్ సెంటిమెంట్‌ను రాజేసి అక్కడ మైలేజ్ పొందడంతో పాటు తెలంగాణలో రేవంత్‌ను ఓడిస్తానని చెప్పి ఇక్కడ ఇమేజ్ సంపాదించే స్కెచ్ వేస్తున్నారట పీకే. అందుకే రేవంత్ ఎంత..ఆయన హాలత్ ఎంత అన్నట్లుగా మాట్లాడుతున్నారట ప్రశాంత్‌కిశోర్.

**పీకే వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్?**

ప్రశాంత్ కిశోర్ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. పీకే ఓ ఇంగ్లీష్ ఛానల్‌తో మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ సోషల్ మీడియా హైలెట్ చేస్తుంటే కాంగ్రెస్ నాయకులు పీకే చేసేదేం లేదు ఆయనతో అయ్యేదేమి కూడా లేదని కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేస్తోంది. త్వరలో జూబ్లీహిల్స్ బైఎలక్షన్ జరగనున్న నేపథ్యంలో ప్రశాంత్ కిశోర్ వ్యాఖ్యలు రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తున్నాయి. పైగా పీకే కామెంట్స్‌ను బీఆర్ఎస్ అడ్వాంటేజ్‌గా మల్చుకుంటోంది.

**పీకే బీఆర్ఎస్‌కు, పొలిటికల్ స్ట్రాటజిస్ట్‌గా పనిచేస్తారని ప్రచారం?**

గత ఎన్నికలకు ముందు పీకే బీఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు పొలిటికల్ స్ట్రాటజిస్ట్‌గా పనిచేస్తారని ప్రచారం జరిగింది. ఆల్‌మోస్ట్ పీకే వ్యూహాలతో ఎన్నికలకు వెళ్తారని ఆయన 30 నుంచి 40 మంది అభ్యర్థులను మార్చాలని కేసీఆర్‌కు సూచించారని అందుకు గులాబీ బాస్ ఒప్పుకోకపోవడంతో కలిసి పనిచేయలేకపోయారని అంటున్నారు. ఇప్పుడు రేవంత్‌ను ఓడిస్తానని పీకే సవాల్ చేస్తుండటంతో అది బీఆర్ఎస్ అస్త్రంగా మార్చుకుంటుంది. పైగా పీకే తన భావజాలం దృష్ట్యా బీజేపీతో కలిసి పనిచేయలేరు. రేవంత్‌ను ఓడిస్తానంటున్నారంటే కాంగ్రెస్‌తో కూడా జతకట్టారు. అలాంటప్పుడు తెలంగాణలో స్ట్రాంగ్ రీజనల్ ఫోర్స్‌గా ఉన్న బీఆర్ఎస్సే పీకేకు ఉన్న బెటర్ ఆప్షన్ అన్న టాక్ వినిపిస్తోంది. బీఆర్ఎస్ కూడా ఇప్పుడు అపోజిషన్‌లో ఉండటంతో పీకేతో సూచనల ప్రకారం నడుచుకోవచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే పీకే ఒంటరిగా పనిచేస్తారో?లేక బీఆర్ఎస్ జతకడుతారో? తెలియదు కానీ రేవంత్‌ను ఓడించి తీరుతానని ఆయన ఛాలెంజ్ చేయడంతో పాటు తెలంగాణలోనే కాదు.నేషనల్ పాలిటిక్స్‌లోనూ ఆసక్తికర చర్చకు దారితీస్తోంది.

**రేవంత్ మూరు□డు.బీహార్ కాంగ్రెస్ యువనేత కన్నయ్యకుమార్?**

అయితే పీకేనే కాదు బీహార్‌కు చెందిన కాంగ్రెస్ యువనేత కన్నయ్య కుమార్ కూడా రేవంత్‌రెడ్డి తీరుపై ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి మూరు□డు. తెలివితక్కువ వాడు బీహార్ ప్రజలను కూలీలు అని ఎలా అంటాడు అంటూ మండిపడ్డారు కన్నయ్య కుమార్. రేవంత్ తమ పార్టీ సీఎం అయినా మూరు□డే అని అంటా! తాను భయపడనంటూ కన్నయ్య కుమార్ స్టేట్‌మెంట్ ఇవ్వడం మరింత సెన్సేషన్ అవుతోంది. బిహార్‌కు చెందిన ఇద్దరు కీలక నేతలు పైగా కాంగ్రెస్ పార్టీలో పాపులర్ లీడర్ అయిన కన్నయ్యకుమార్ కూడా రేవంత్ తీరును తప్పుబట్టడం చర్చనీయాంశంగా మారుతోంది. మరి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చాక రేవంత్ బిహార్‌లో ప్రచారానికి వెళ్తే ఎలాంటి రియాక్షన్స్ ఉంటాయో? డైలాగ్ వార్ ఎలా ఉండబోతోందో చూడాల్సి ఉందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

## టీడీఆర్ స్కామ్‌లో కాంగ్రెస్ గద్దలు

### తెలంగాణ బీఆర్ఎస్ నేత కేటీఆర్

-మొదటి పేజీ తరువాయి

ట్రాన్స్ఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్ (టీడీఆర్) జారీలో కుంభకోణం జరుగుతోంది అని నేను వెల్లడించి ఆరు నెలలు దాటిందని ఎక్స్ వేదికగా గుర్తు చేశారు. ఇప్పుడది తీవ్ర రూపం దాల్చి వేల కోట్ల భారీ కుంభకోణం అయ్యిందని సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ముఖ్యనేత అనుచరుడి కనుసన్నల్లో టీడీఆర్‌లబ్లాక్ దందాకొనసాగుతోంది జీహెచ్ఎంసీలో కొత్త టీడీఆర్‌ల జారీ నిలిపివేసి, కృత్రిమ కొరత సృష్టించి వేల కోట్లు దండుకుంటున్నారు కాంగ్రెస్ గద్దలు అని కేటీఆర్ ఆరోపించారు.

**టీడీఆర్ లు దొరక్క రియల్ ఎస్టేట్ మరింత పతనం**

బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కో టీడీఆర్ పై 22%తో దొరికిన సర్టిఫికెట్ ఇప్పుడు 55 నుంచి 60 శాతం చెల్లించిన దొరకడం లేదని బీఆర్ఎస్ ఆరోపిస్తుంది. కొత్త టీడీఆర్ లను జీహెచ్ఎంసీ పరిధిలో నిలిపివేయడం ఒకటి రెండు జారీ చేసిన అవి పెద్దలవే కావడంతో టీడీఆర్ సర్టిఫికెట్లను పొందడం చిన్నపాటి బిల్డర్లకు కష్టంగా మారిన పరిస్థితి. టీడీఆర్ లకు కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటున్నారని దీంతో వందల కోట్ల రూపాయల విలువైన టీడీఆర్‌లు నిలిచిపోయి నిర్మాణరంగంపై ప్రతికూల ప్రభావం పడుతుందని అంటున్నారు. కొత్త టీడీఆర్ లు జారీ చేయవద్దని తాజాగా ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయని అందుకే గతంలో మాదిరిగా జీహెచ్ఎంసీ టీడీఆర్ ల దరఖాస్తులు పరిశీలించడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై బీజేపీ ప్రత్యేక ఫోకస్!

-మొదటి పేజీ తరువాయి

మొదలు పెట్టింది. ఇందుకోసం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు త్రిసభ్య కమిటీని వేశారు. జూబ్లీహిల్స్ పరిధిలో ఉన్న నాయకులు, స్థానికంగా ఉన్న కార్యకర్తలు, బీజేపీ ముఖ్య నేతల అభిప్రాయాలు సేకరించి ఎవరు అభ్యర్థి అయితే బాగుంటుంది అనేదానిపై కసరత్తు చేయనున్నారు. బీజేపీ నుంచి చాలా మంది టికెట్ రేసులో ఉన్నారు. అయినప్పటికీ ప్రధానంగా గతంలో పోటీ చేసిన దీపక్ రెడ్డి, కీర్తి రెడ్డి, ఆకుల విజయ, కిలారి మనోహర్ పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. అనేకమంది పేర్లు వినిపిస్తున్నా టికెట్ ఇచ్చేది ఒకరికే కాబట్టి ఆ టికెట్ ఎవరికి ఇస్తే బాగుంటుంది, ఎవరిని అభ్యర్థిగా ఎంపిక చేస్తే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ గెలుపు సాధించే అవకాశం ఉంటుంది అనేదానిపై కసరత్తు చేసి అభ్యర్థిని ఎంపిక చేయనుంది త్రిసభ్య కమిటీ. క్షేత్రస్థాయిలో ఇప్పటికే కార్యకర్తలు పని చేస్తున్నారు. బూత్ వెరిఫికేషన్, ఓట్ వెరిఫికేషన్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. పార్టీ అభ్యర్థి ఎవరైతే బాగుంటుంది, అభ్యర్థిగా ఎవరుంటే పార్టీ గెలిచే అవకాశం ఉంటుంది అనే అంశాలపై క్షేత్రస్థాయిలో పని చేస్తున్న వారి అభిప్రాయాలు తీసుకోవడం, రాష్ట్రంలోని ముఖ్య నేతల అభిప్రాయాలు తీసుకోవడం, నియోజకవర్గంలోని కీలక నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు సేకరించి మూడు పేర్లను రాష్ట్ర నాయకత్వానికి కమిటీ సూచించనుంది. రాష్ట్ర నాయకత్వం ఆ మూడు పేర్లను జాతీయ నాయకత్వానికి పంపుతుంది. ఆ తర్వాత తుది పేరును జాతీయ నాయకత్వం పంపించడం జరుగుతుంది.

**బీజేపీ టికెట్ రేసులో ప్రధానంగా వినిపిస్తున్న పేర్లు?**

ప్రధానంగా దీపక్ రెడ్డి, కీర్తి రెడ్డి, ఆకులవిజయ పేర్లు వినిపిస్తున్న నేపథ్యం. గతంలో పోటీ చేసిన అనుభవం దీపక్ రెడ్డికి ఉంది. కీర్తి రెడ్డి క్షేత్రస్థాయిలో పనిచేస్తూ ప్రజల్లోకి వెళ్తున్నారన్న గుర్తింపు ఉంది. తాను పుట్టి పెరిగిన ఏరియా, స్థానికంగా తనకు బలం ఉందని, సామాజికవర్గం తనకు కలిసి వస్తుందంటూ ఆకుల విజయ చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఈక్వేషన్స్ నడుస్తున్నాయి.ఈ క్రమంలో తనకే టికెట్ ఇవ్వాలని ఆకుల విజయ అడుగుతున్నారు. గతంలో పోటీ చేసిన దీపక్ రెడ్డికి మరో ఛాన్స్ ఇస్తారా? కొత్త అభ్యర్థిని ఎంపిక చేస్తారా? ఈ ముగ్గురు కాకుండా నూతన అభ్యర్థి ఎవరైనా తెరపైకి వస్తారా? అన్నది తెలియాల్సి ఉంది.

## ఐటీఐలు ఆత్మ నిర్భర్ భారత్ వర్క్‌షాప్‌లు

**నీలగిరివార్త:** ఐటీఐలు ఆత్మ నిర్భర్ భారత్‌కు వర్క్‌షాప్‌లని ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యాలకు అనుగుణంగా ఐటీఐల నెట్‌వర్క్‌ను తీర్చిదిద్ద డానికి రూ.60 వేల కోట్లతో పీఎం సేత పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. దీంతోపాటు 400 నవోదయ, 200 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 1,200 వృత్తి విద్య నైపుణ్య ప్రయోగశాలలు ఏర్పాటు చేసే పథకానికీ శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించారు. శనివారం దిల్లీలోని విజ్ఞాన్ భవన్ వేదికగా జరిగిన 'కౌశల్ దీక్షంత్ సమారోహ్' కార్యక్రమంలో పాల్గొని దేశం నలుమూలల నుంచి వచ్చిన ఐటీఐ విద్యార్థులను ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఐటీఐల్లోని వివిధ ట్రేడ్లలో జాతీయ స్థాయిలో టాపర్లుగా నిలిచిన 46 మందికి అవార్డులు అందజేసి సత్కరించారు.

# మల్లోజులకు మహారాష్ట్ర ప్రభుత్వం తప్ప మరో దారి?..

## ఆధిపత్య పోరులో అన్నలు..



**నీలగిరివార్త:** నిషేధిత మావోయిస్ట్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ సోనూ, అభయ్, భూపతి, మాస్టర్ లొంగుబాటు అనివార్యం అంటూ సామాజిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్న సమయంలో అభయ్ ద్రోహి అంటూ మావోయిస్ట్ పార్టీ ప్రకటన చేయడం పట్ల అపకీర్తిని మూటగట్టుకుంది ఆ పార్టీ అంటే అతిశయోక్తి కాదు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జన్మించిన మల్లోజుల వేణుగోపాల్ నాలుగు దశాబ్దాల క్రితం ఉద్యమ బాట పట్టారు. 2010 ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సర్కటపల్లిలో జరిగిన ఎన్కౌంటర్ లో మావోయిస్ట్ చెరుకూరిహ రాజ్ కుమార్ సహా నాగపూర్ కు చెందిన జర్నలిస్ట్ హిమేష్ చంద్ర పాండే మృతి చెందరు. మహారాష్ట్ర గాడ్చిరోలి దండకారణ్య ప్రత్యేక జూనల్ కమిటీ ప్రతినిధిగా అప్పటివరకు వ్యవహరించిన వేణుగోపాల్ రాజ్ కుమార్ మృతి అనంతరం మావోయిస్ట్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులు అయ్యారు. బెంగాల్ రాష్ట్రంలోని సింగూర్, నంది గామ్, లాల్గడ్ ఉద్యమాలకు కర్త కర్మగా పేరుపొంది 2011లో మృతి చెందిన మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్ జీ, దాదా మావోయిస్ట్ పార్టీకి అందించిన కాంట్రిబ్యూషన్‌తో మల్లోజుల కుటుంబం దేశవ్యాప్తంగా ప్రచారంలోకి వచ్చింది. పెద్దపల్లిలో జరిగిన కిషన్ జీ కడసారి వీడ్కోలు పలికేందుకు వచ్చిన విప్లవ అభిమానులు కిషన్ జీ చితాభస్మాన్ని తీసుకొని వెళ్ళడం కావచ్చు చివరి మజిలీ వార్త స్వీకరణ కోసం దేశ నలుమూల నుండి మీడియా బృందాలు వచ్చాయంటే అర్థం చేసుకోవచ్చు కిషన్ జీ ప్రజలను ఎంతగా ప్రభావితం చేశారో. వేణుగోపాల్ తండ్రి, తాతయ్యలు నాగపూర్ కేంద్రంగా జరిగిన భారత స్వాతంత్ర్య ఉద్యమం వివిధ పోరాటాల్లో పాల్గొన్న చరిత్ర ఉంది. వేణుగోపాల్ తల్లి మధురమ్మ వంద సంవత్సరాల వయసులో 2022లో మృతి చెందటం అప్పుడు తల్లి మధురమ్మ మృతికి నివాళులు అర్పిస్తూ వేణుగోపాల్ రాసిన కథనం మెయిన్ స్ట్రీమ్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం కావడం జరిగింది. 2025 జనవరి ఒకటిన వేణుగోపాల్ భార్య తారక్క62 అలియాస్ సిడం సహా మరో పదిమంది మావోయిస్టులు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్ ఎదుట గాడ్చరోలిలో లొంగిపోవడం పెద్ద చర్చకు తెరలేచింది. నక్సల్ ఉద్యమ చరిత్రలో ఆ పార్టీ జనరల్



సెక్రటరీ హోదాలో చారు మజుందార్ మృతి తర్వాత యాభై ఏళ్ల అనంతరం ఆపరేషన్ కగార్ లో నంబల కేశవ్ రావు మృతి చెందటం కేంద్ర ప్రభుత్వం సాధించిన అతిపెద్ద విజయంగా చెబుతున్న వారు లేకపోలేదు. మావోయిస్ట్ ఉద్యమానికి నంబల కేశవ్ రావు లేని లోటు పూడ్చలేనిది అని ఆ స్థానంలో తిరుపతిని నియమించినట్లు పట్టణ ప్రాంతాల్లో కరపత్రాలు వెలుగులోకి రావడంతో మల్లోజుల వేణుగోపాల్ అభయ్ పేరిట ప్రకటన విడుదల కావడం అందుకు కౌంటర్ ఇస్తూ తెలంగాణ ప్రతినిధి జగన్ లేఖ విడుదల చేయడం జరుగుతుంది. ఆధిపత్య పోరులో అన్నలు ఉన్నట్లు, అభయ్ ద్రోహి అంటూ ప్రకటన విడుదల కావడం కులమతాలకు అతీతంగా ఎంతో కమిట్మెంట్ ఉన్న ఉద్యమంగా పేరున్న నేపథ్యంలో విమర్శలు ఆరోపణల పాలసీ తెరమీద కనిపిస్తుంది. మావోయిస్టులు బలపడడానికి ముఖ్య కారణం కామ్యునికేషన్ ఇన్ ఇన్ఫర్మేషన్ అని భావించిన నిఘా సంస్థలు మావోయిస్టుల సమాచార సత్సంబంధాలను ఎక్కడికక్కడ బ్రేక్ చేయటంతో బలగాలు దినదినం పై చెయ్ సాధిస్తూ వస్తున్నాయి. ఇక్కడ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అనేకసార్లు వెల్లడించిన విషయం గుర్తుచేసుకోవాలి. తెలుగు రాష్ట్రాలకు చెందిన కొందరు వ్యక్తులను అర్బన్ మావోయిస్టులుగా పేర్కొంటూ దండకారణ్యంలో ఉన్న మావోయిస్టులకు సహకారం అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలో లొంగిపోతున్న మావోయిస్టులకు ప్రభుత్వం పెద్దమొత్తంతో నగదు పునరావాసం కల్పించడం పట్ల, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన ప్రాధాన్యతనే కాంగ్రెస్ ప్రభుత్వం మావోయిస్టులకు ఇస్తుందని కేంద్రం సిరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం పై మావోయిస్టులు ఆధారపడి ఉన్నారా లేక మావోయిస్టుల పై ప్రభుత్వాలు ఆధారపడి ఉన్నాయా అన్న అన్ని కోణాల్లో అంతర్గత భద్రత పై ఫోకస్ పెట్టిన కేంద్రం. దేశంలోని అన్ని రాష్ట్రాల అత్యున్నత స్థాయి పోలీస్ అధికారులతో కొద్దిరోజుల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక సమావేశం కోసం ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు సమచారం. ఈ క్రమంలో అభయ్ అలియాస్ వేణుగోపాల్ మావోయిస్ట్ పార్టీ పై ఆరోపణలు చేయడంతో అటు ఆ పార్టీ అభయ్ తీరును వ్యతిరేకించడం ఇటు తెలంగాణ రాష్ట్రంలో వెలువడిన జగన్ లేఖతో అభయ్ లొంగుబాటుకు తెలంగాణలో అన్ని దారులు మూసుకపోయినట్లు కనిపిస్తుంది. ఇప్పుడు అభయ్ కి మహారాష్ట్ర ప్రభుత్వం పరిచిన ఏరా తివాచీలు తప్ప మరో దారి ఉన్నట్లు కనిపించడం లేదు. వేచిచూడాలి పెద్దపల్లిలో పుట్టిన వేణుగోపాల్ కు ఏ ప్రజాప్రతినిధి అండ లభిస్తుందో..

# కొండాపూర్‌లో హైడ్రా కూల్చివేతలు

**ఈ ప్రభుత్వానిదేనని హైకోర్టు తీర్పు**

**ఈ భూములురైతులవేనని రంగారెడ్డి కోర్టు తీర్పు నిచ్చిన నేపథ్యం**

**ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు**

**దాదాపు 3, 600 కోట్ల రూపాయల విలువ చేసే 36 ఎకరాల భూమి**



**నీలగిరివార్త :** కొండాపూర్ లో ప్రభుత్వ భూమిలో ఉన్న ఆక్రమణలను శనివారం హైడ్రా కూల్చివేసింది. దాదాపు 3, 600 కోట్ల రూపాయల విలువ చేసే 36 ఎకరాల ప్రభుత్వానిదేనని హైకోర్టు తీర్పు నేపథ్యంలో హైడ్రా యుద్ధ ప్రాతిపదిన ఆక్రమణలను తొలగించింది.రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం సర్వే నెంబర్ 59లో ఉన్న కొండాపూర్ ప్రభుత్వ భూములను కొందరు ఆక్రమించారని ప్రభుత్వం హైకోర్టు నాశ్రయించింది. ఈ భూములను రైతుల పేరిట కొందరు దుర్వినియోగం చేసినట్లు ప్రభుత్వం వాదనలు వినిపించింది. ఈ భూములు రైతులవేనని రంగారెడ్డి కోర్టు తీర్పు నిచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం హైకోర్టు నాశ్రయించింది. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు నిచ్చింది. ప్రభుత్వ భూములను పరిరక్షించాలని హైకోర్టు తీర్పు నేపథ్యంలో హైడ్రా కూల్చివేతలు ప్రారంభించింది. భిక్షపతి నగర్ ప్రభుత్వభూమిలో ఉన్న ఆక్రమణలు తొలగించే సమయంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసు బందోబస్తు మధ్య హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. తాత్కాలిక షెడ్డును ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని హైడ్రా ఖాళీ చేయించింది. 25 ఏళ్లుగా ఈ భూములు వివాదంలో ఉన్నాయి.

**శాతంరాయిలో 12 ఎకరాల ప్రభుత్వభూమిని కాపాడిన హైడ్రా**

హైడ్రా గత నెలలో కబ్జాదారులపై కొరడా ఝుళిపించింది. శంషాబాద్‌లో రూ.500 కోట్ల విలువైన 12 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జాదారుల చెర నుంచి కాపాడింది. ఆక్రమణలను తొలగించడమే కాదు ఇది ప్రభుత్వ భూమి హైడ్రా పరిరక్షించింది అని హైడ్రా అక్కడ బోర్డులను పాతింది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం శాతంరాయి గ్రామంలోని సర్వే నంబర్ 17లో 12 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురైంది. దీనిపై స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేయడంతో క్షేత్రస్థాయిలో అధికారులు సమగ్ర సర్వే చేశారు. అది ప్రభుత్వ భూమి అని నిర్ధారించుకొన్న హైడ్రా కూల్చివేతలు ప్రారంభించింది. షెడ్లు, చుట్టూ ఏర్పాటు చేసిన ప్రహరీని తొలగించింది. 12 ఎకరాల్లో ఎకరం మేర నివాసాలు, ఆలయం, మసీదు ఉండగా వాటి జోలికి వెళ్లలేదని హైడ్రా స్పష్టం చేసింది. శాతంరాయిలోని 12 ఎకరాల భూమిని 2011లో ప్రభుత్వం ఇంటర్మీడియట్ బోర్డుకు కేటాయించింది. భూమి తమదని స్థానిక రాజకీయ నేత ఆక్రమించారు. అనీష్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ బోర్డులు అక్కడ వెలిసాయి. ఆ భూమిలో ఆ సంస్థ నిర్మాణాలకు చేపట్టడానికి సిద్ధమయ్యారు. షెడ్లు, ప్రహరీ గోడ నిర్మించారు. వీటి ఫోటోలను స్థానికులు హైడ్రాకు పంపించారు. ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు కూడా భూమి కబ్జాపై ఫిర్యాదు చేశారు. స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన హైడ్రా బృందం అది ప్రభుత్వ స్థలంగా తేల్చింది. రాళ్లు, రప్పలతో ఉన్న ఈ భూమిని కబ్జాదారులు వ్యవసాయ భూమి అని చెప్పుకున్నారు. భూమిలో వ్యవసాయం చేస్తున్నామని బుకాయించారు. అస్ఫజాహీ వారసుల నుంచి కొన్నామని కబ్జాదారులు నకిలీ పత్రాలు సృష్టించారు. శంషాబాద్ పరిధిలో కొన్ని కుటుంబాలకు చెందిన భూములు అసలు లేనే లేవని రెవెన్యూ అధికారులు తేల్చారు. కబ్జాదారుల వాదనలో వాస్తవం లేదనే నిర్ణయానికి హైడ్రా వచ్చేసింది. మరో ప్రాంతంలో ఉన్న భూములను కబ్జాదారులు శాతంరాయిలో చూపే ప్రయత్నం చేసినట్టు హైడ్రా పేర్కొంది. అనీష్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థకు చెందిన శ్రీపాద దేశ్ పాండే భూములు వివాదాల్లో ఉన్నట్టు హైడ్రాకు అనేక ఫిర్యాదులు అందాయి.

**గాజుల రామారంలో 100 ఎకరాల ప్రభుత్వభూమి**

గత నెలలో గాజుల రామారంలో 4, 500 కోట్ల రూపాయల విలువ చేసే 100 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా పరిరక్షించింది. సర్వే నెంబర్ 397లో ఉన్న భూముల్ని కొందరు ఆక్రమించి 60 లేదా 70 గజాల ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్నారు. ఒక్కో ప్లాటు పది లక్షల రూపాయల వరకు ఉంటుందని అధికారులు గుర్తించారు. మార్కెట్ ప్రకారం 1500 కోట్ల రూపాయలు ఉంటుందని అధికారులు తెలిపారు.

### ప్రయాణికులకు TGSRTC బిగ్ షాక్..

-మొదటి పేజీ తరువాయి

బస్సుల్లో అదనపు ఛార్జీలు వసూలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో 2,800 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను సమకూర్చుకునేందుకు టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం చర్యలు ప్రారంభించింది. రాబోయే రెండేళ్లలో దశల వారీగా ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనుంది. ఎలక్ట్రిక్ బస్సుల మౌలిక సదుపాయాల వ్యయాన్ని సమకూర్చుకునేందుకు సిటీ బస్సుల్లో అదనపు ఛార్జీని విధించేందుకు సర్కార్ అనుమతి ఇచ్చింది. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 25 డిపోలు ఉన్నాయి. అందులో 6 డిపోల పరిధిలో 265 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తుండగా.. ఈ ఏడాదిలో అందుబాటులోకి రానున్న మరో 275 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆర్థిక భారాన్ని మోయలేం.. అందుకే చార్జీలు పెంచాల్సి వస్తోందని టీజీఎస్ఆర్టీసీ అంటోంది.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
ఆదివారం
05.10.2025

# ఎపిలప్సీ రోగులకు ఉచితంగా మందులు ఇవ్వాలని డిమాండ్

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**








ఎపిలప్సీ (అపస్మార) మరియు నాడీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులకు అవసరమైన ఆక్స్‌కార్బజెపైన్ 300ఎంజీ వంటి కీలక ఔషధాలను ప్రభుత్వం ఉచితంగా అందించాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు ప్రస్తుతం ఈ మందులు మార్కెట్లో లభిస్తున్నప్పటికీ ధరలు ఎక్కువగా ఉండటం వల్ల పేద మధ్యతరగతి కుటుంబాలు వాటిని సకాలంలో కొనుగోలు చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం ఇప్పటికే మధుమేహం రక్తపోటు క్షయ వ్యాధి వంటి వ్యాధుల చికిత్సకు కావాల్సిన మందులను ఉచితంగా అందిస్తున్న నేపథ్యంలో ఎపిలప్సీ రోగులకు కూడా ఈ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు ప్రజల అభ్యర్థన మేరకు ఎంజీఎం ఆసుపత్రులు ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పిహెచ్ సి), (ఏఎన్ఎం) సెంటర్ల ద్వారా ఈ ఔషధాలను ఉచితంగా అందించే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు ఆరోగ్యం ప్రతి పౌరుడి మౌలిక హక్కు కాబట్టి నిరుపేదలు మరియు సామాన్య ప్రజల కోసం ఈ జీవనావసర మందులను ప్రభుత్వం తక్షణమే ఉచితంగా అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ధర్మ సమాజ్ పార్టీ ధర్మ యుద్ధం

## హనుమకొండ జిల్లా నాయకులు బొంకూరి రాజు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రంలో భారత రాజ్యాంగ స్ఫూర్తిని బహుజన మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ దశబ్ద కాలంపైగా బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలను సామాజికంగా మరియు రాజకీయంగా చైతన్య పరుస్తూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ అధినాయకులు డాక్టర్ విశారధన్ మహారాజ్ నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల సమరంలో ధర్మ సమాజ్ పార్టీ ధర్మ యుద్ధం చేయబోతుందని ఎల్కతుర్తి మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా నాయకులు బొంకూరి రాజు అన్నారు మన రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలకు సమానమైన రాజకీయ అవకాశాలు ధర్మసమాజ్ పార్టీ కల్పిస్తుందన్నారు అగ్రవర్ణ నాయకత్వంలో నడుస్తున్న పార్టీలు మెజార్టీ ప్రజలైన బీసీ ఎస్సీ ఎస్టీలకు అన్ని రంగాల్లో అన్యాయం చేస్తున్నాయి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే విద్య ఉద్యోగ నామినేటెడ్ పదవులలో ముందుగా సమన్యాయం చేయాలన్నారు తెలంగాణ బహుజన ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్న అగ్రవర్ణ పార్టీలకు అభిముఖంగా బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల స్వధర్మంతో స్వశక్తి ఉద్యమముతో నిర్మాణమైన ధర్మ సమాజ్ పార్టీ మెజార్టీ ప్రజల స్వరాజ్య కాంక్షను నెరవేర్చడానికి మాన్యశ్రీ కాన్సీరామ్ యుద్ధనీతితో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ధర్మ యుద్ధం చేయబోతుందని బొంకూరి రాజు అన్నారు

# జియో నెట్వర్క్ డౌన్ పరేషాల్లో కస్టమర్లు

## నాగిరెడ్డిపేట్ మండల ఆత్మకూరులో గ్రామంలో సమస్య

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి (ఆత్మకూరు గ్రామం).**

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట్ మండల్ ఆత్మకూరు గ్రామంలో గత కొన్ని రోజులుగా ప్రజల పాలిట గుదిబండగా జియో నెట్వర్క్ దేశంలోనే ప్రవేట్అతిపెద్ద నెట్వర్క్ లో జియో ఒకటిగా కస్టమర్ల అభిమానాన్ని చురగున్నది. కానీ గత కొన్ని రోజులుగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని కొన్ని గ్రామాల్లో జియో నెట్వర్క్ సాంకేతిక సమస్యలు సర్వర్ సమస్య వినియోగదారులను వేధిస్తుంది. ఆత్మకూరు గ్రామ ప్రజలు ఎన్నోసార్లు జియో ప్రతినిధులకు తెలియజేసిన పట్టించుకోలేదని వాపోయారు



# బైక్ ర్యాలీ చేసిన ఉపాధ్యాయులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఫ్యాప్టో ఆధ్వర్యంలో శనివారం తాళ్లపూడిలో ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ కన్యకా పరమేశ్వరి గుడి వద్ద నుండి మెయిన్ బజారు, అయ్యర్ హోటల్, నటరాజ థియేటర్ మీదుగా పైడిమెట్ట జంక్షన్ నుండి తహసీల్దార్ ఆఫీసు వరకు ర్యాలీ నిర్వహించారు. సుమారు 50 బైక్ లతో ర్యాలీ చేశారు. ర్యాలీలో పాల్గొన్న తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య డిప్యూటీ సెక్రటరీ జనరల్ దున్నా దుర్గారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 15నెలలు కావస్తున్నా ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టి పెట్టకపోవడం బాధాకరమన్నారు. 4 డి ఏ లను విడుదల చేయాలన్నారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనులు లేకుండా చేయాలన్నారు. పి ఆర్ సి కమీషన్ నియమించి 30 శాతం ఐ ఆర్ ఇవ్వాలన్నారు. సమస్యల సాధనకు 7వ తేదీ మంగళవారం విజయవాడలో నిర్వహించే రాష్ట్ర స్థాయి ధర్నా విజయవంతానికి ఈ ర్యాలీ నిర్వహిమచినట్లు చెప్పారు. బైక్ ర్యాలీలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ర్యాలీలో రమాదేవి, లక్ష్మీ ప్రసన్న, జె డి సునీత, శంకర్, రవి, ప్రసాదరావు, జిల్లా నాయకులు సనపల శేఖర్, రాజారత్నం, విజయబాబు, రమేష్ చిట్టిరాజు ఉన్నారు.



# జాతీయ స్థాయిలో సత్తా చాటిన పల్లవి

## ప్రత్యేకంగా అభినందించిన ఉప ముఖ్యమంత్రి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, అక్టోబర్ 4:**

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లో సత్తా చాటిన ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన తాల్లూరి పల్లవిని చూసి ఖమ్మం జిల్లా మొత్తం గర్విస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. జిల్లాకు చెందిన బిడ్డ జాతీయ స్థాయిలో సత్తా చాటడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ విభాగంలో జాతీయ స్థాయిలో టాపర్ గా నిలవడం మనందరికీ గర్వకారణం అని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమారోహ్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా పల్లవి శనివారం జాతీయ అవార్డును స్వీకరించడం సంతోకరమని అన్నారు. తాల్లూరి పల్లవిని ఆదర్శంగా చేసుకుని యువత ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, శాస్త్రసాంకేతిక రంగాల్లో తమ ప్రతిభను చాటాలని ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తాల్లూరి పల్లవి తల్లిదండ్రులు తల్లూరి రవి, అజితలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేకంగా అభినందించారు.

**పల్లవికి జాతీయ అవార్డు మంత్రి పొంగులేటి అభినందన**

పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన పల్లవి జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం గర్వకారణమని... ఇది యువతకు ప్రేరణ కలిగించే ఘనత అని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. తాళ్లూరి పల్లవి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ విభాగంలో ఆల్ ఇండియా ట్రేడ్ టాపర్ గా నిలిచి ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమారోహ్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా శనివారం జాతీయ అవార్డును స్వీకరించింది. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి ఓ ప్రకటన విడుదల చేశారు. పల్లవితో పాటు ఆమె తల్లిదండ్రులు తాళ్లూరి రవి, అజితలను కూడా అభినందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

# స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## నగర మేయర్ గుండు సుధారాణి.

## కమిషనర్ తో కలిసి చెత్త బుట్టలు పంపిణీ చేసిన మేయర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం అని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. శనివారం నగర పరిధి లోని 29 వ డివిజన్ ను మోడల్ డివిజన్ గా చేపట్టి స్వచ్ఛ భారత్ లో భాగం గా చేపట్టిన కార్యక్రమం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి శానిటేషన్ పై అవగాహన కల్పించడమే కాకుండా స్థానికులకు తడి పొడి చెత్తను వేరుగా అందించడానికి వీలుగా చెత్త బుట్టలను మేయర్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తడి పొడి చెత్తను వేరు గా అందించడానికి వీలుగా ప్రజలలో అవగాహన కలిగించడానికి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా 29 డివిజన్ ను మోడల్ డివిజన్ గా పైలెట్ గా తీసుకొని తొలి సారిగా అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఈ డివిజన్ లోని రామన్న పేట లోని 11 వ బ్లాక్ గాంధీ విగ్రహం ప్రాంతంలో స్థానికులకు చెత్త బుట్టలను పంపిణీ చేయడం జరిగిందని బల్దియా వ్యాప్తం గా 66 డివిజన్ లలో కూడా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఇందులో భాగం గా ప్రతి ఇంటింటికి వెళ్ళి తడి పొడి చెత్త వల్ల కలిగే అనర్థాలను మేయర్ కమిషనర్ లు వివరించారు. తడి చెత్తను ప్రతి రోజు డంప్ యార్డు కు చేర్చడం తద్వారా అక్కడ నిప్పు రాజేయబడి దాని నుండి వచ్చే పొగ వల్ల పర్యావరణానికి విఘాతం కలుగుతుందని, గృహిణులు తడి చెత్తను కార్పొరేషన్ నుండి వచ్చే చెత్త తరలింపు వాహనాలకు ఇవ్వకూడదు అని భావిస్తే వారే ఇంటి వద్ద నే తడి చెత్త ను ప్రాసెసింగ్



చేయడం ద్వారా 21 రోజుల తర్వాత కంపోస్ట్ ఎరువు మట్టి గా తయారు అవుతుందని దానిని ఇంటి లో పెంచబడే మొక్కల పెరుగుదలకు వినియోగించవచ్చని పొడి చెత్తను డి ఆర్ సి సి కేంద్రాలలో అమ్మడం ద్వారా ఆర్థిక పరిపుష్టి చేకూరుతుందని వరంగల్ నగరాన్ని క్లీన్ నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా స్వచ్ఛ నగరం గా తీర్చిదిద్ది పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాల్సిన అవసరం ఉందని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ సానిటరీ సూపర్వైజర్ గోల్కొండ శ్రీను భద్రకాళి దేవస్థాన ధర్మ కర్త ఓరుగంటి పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# గొట్టిముక్కల గ్రామంలో ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

శనివారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ దోమకొండ మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం సీజన్ లో పండించిన వరిధాన్యాన్ని కొనుగోలు చేయడానికి జిల్లా వ్యాప్తంగా 427 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని వాటిలో 194 డిఆర్డిఎ ఐకెపి ద్వారా వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వానాకాలం పంట చేతికి వచ్చినందున వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి అన్ని దాన్యం కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిని కవర్స్, వేయింగ్ మిషన్స్, తేమ కొలిచే మిషన్స్, గన్ని బ్యాగులు సమకూర్చామని అన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక వసతులు కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేసి వరి ధాన్యాన్ని రైతులు నుండి కొనుగోలు చేసి త్వరగా పేమెంట్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సురేందర్, డిసిఎస్ఓ వెంకటేశ్వర్రావు, డిఎం సివిల్ సప్లై శ్రీకాంత్, స్థానిక తాసిల్దార్, ఎంపీడీవో, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# జంక్షన్ల నిర్వహణ పక్కాగా జరగాలి

## జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

జంక్షన్ల నిర్వహణ పక్కాగా జరగాలని జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. శనివారం జిడబ్ల్యూ ఎంసీ పరిధిలోని అలంకార్, జవహర్ కాలనీ, వడ్డేపల్లి, ఫాతిమనగర్ జంక్షన్ల వద్ద పూర్తయిన అభివృద్ధి పనులు, నిర్వహణను పరిశీలించారు.

ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ జనగణ సమాగమ కేంద్రాలైన కూడలిలను అందంగా తీర్చిదిద్దిన తర్వాత వాటి నిర్వహణ పై నిర్లక్ష్యం చూపకూడదని, ప్రతిరోజూ పరిశీలించి శుభ్రత, విద్యుద్దీపాల నిర్వహణ, మొక్కల సంరక్షణ వంటి అంశాలపై నిత్యం పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కూడలిల సుందరీకరణ ప్రాంతాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా ఉండేలా చూసుకోవడం అవసరమన్నారు.

ప్రజలు నిత్యం చూస్తూ ఉండే కూడలిలను పట్టణం ప్రతిబింబంగా భావించి వాటి నిర్వహణలో అత్యంత శ్రద్ధ తీసుకోవాలని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిడబ్ల్యూ ఎంసీ ఈఈలు రవి కుమార్, సంతోష్ బాబు ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.



నీలగిరివార్త

## సంపాదకీయం

# కరూర్ లాంటి ఘటనలు ఆపలేమా ?

దేశంలో రాజకీయ పార్టీల కార్యకలాపాలు నానాటికీ శృతి మించుతున్నాయి. ప్రజల ప్రాణాలంటే లెక్క లేకుండా పోయింది. ప్రజలను ఏమార్చడం, సెంటిమెంట్లను రెచ్చగొట్టడం, అధికారం సంపాదించడం అలవాటు చేసుకున్నారు. ఈ క్రమంలో రాజకీయ పార్టీల విన్యాసాలు ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నాయి.

కరూర్ ఘటనపై మద్రాస్ హైకోర్టు సిట్‌ను వేసింది. దర్యాప్తు జరిపి నిజానిజాలు వెలికి తీసినా అందుకు కారకులైన ఆ పార్టీ వారిమీద ఎలాంటి చర్యలు ఉంటాయన్నది వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. గతంలో ఇలాంటి ఘటనలు చూశాం. ఎపిలో చంద్రబాబు హయాంలో గోదావరి పుష్కరాల సందర్భంగా పదుల సంఖ్యలో చనిపోయారు. జగన్ మొన్నటికి మొన్నర్యాలీలో ఒకరిద్దరు చనిపోయారు. రాజకీయ నేతల హత్యలుగా వీటిని పరిగణించి చర్యలు తీసుకుని ఉంటే కరూర్ ఘటన జరిగివుండేది కాదు. భారీగా బహిరంగ సభలు నిర్వహించడం, ర్యాలీలు చేపట్టడం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయి. అయినా ఆయా పార్ఈుల నేతల్లో కించిత్తు కూడా పశ్చాత్తాపం లేదు. తమిళనాడు కరూర్‌లో టివికె నాయకుడు, సినీ నటుడు విజయ్ సభలో చోటుచేసుకున్న మహా విషాదం మాటలకందనిది. నిర్వాహకుల భద్రతా లోపాలే తొక్కిసలాటగా మారి 41 మంది ప్రాణాలను బలిగొనడం ఏమాత్రం క్షంతవ్యం కాదు. ఇలాంటి ర్యాలీలు చేపట్టి ఏం ఉద్ధిరిస్తారన్నది ప్రజలు కూడా ఆలోచించాలి. వీరంతా మన ఓట్లను కొల్లగొట్టే యంత్రాలని గుర్తించాలి. మనదగ్గర ఓటు ఆయుధం ఉందని గుర్తించి మసలుకోవాలి. నటుడు విజయ్‌ను చూడడానికి వచ్చిన 41మంది చనిపోతే ఆ కుటుంబాలు ఏం కావాలి. తీవ్రంగా గాయపడిన 80 మందిలో ఐదుగురి పరిస్థితి నేటికీ విషమంగానే ఉంది. ప్రాణాలు కోల్పోయిన, గాయపడిన వారంతా అణగారిన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన వారే. వారిని ఆదుకునేందుకు ఎలాంటి ప్రణాళిక ఉందో చెప్పడం లేదు. వారి కుటుంబాలకు భరోసా ఎవరు ఇస్తారో చెప్పడం లేదు. పోలీసులు ఇలాంటి ర్యాలీలకు అనుమతి ఇచ్చేముందు ఎందుకు ఆలోచించరన్నది కూడా ముఖ్యమే. హీరో విజయ్ వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల కోసం ఈ నెల 13 నుంచి రాష్ట్రవ్యాప్తంగా వీకెండ్ రోడ్ షోలు ప్రారంభించారు. విజయ్ ను చూసేందుకు అత్యధిక సంఖ్యలో సభలకు తరలివస్తున్నారు. వారికి తగిన భద్రత కల్పించడం, వారు ఇళ్లకు క్షేమంగా చేరుకునేలా ఏర్పాట్లు చేయడం నిర్వాహకుల బాధ్యత. అలాంటి బాధ్యతలను గాలికి వదిలేయడంతో తొక్కిసలాట ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తమ పార్టీపై పోలీసులు ఆంక్షలు విధిస్తున్నారంటూ టివికె పార్టీ చేస్తున్న వాదనలో నిజం లేదు. ఎందుకంటే ఇలాంటి ర్యాలీలు నిర్వహించి ఏం చేస్తారన్నది చెప్పాలి. తగిన భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని, ఆస్తుల విధ్వంసం చేస్తున్న వారిపై నిర్వాహకులకు నియంత్రణ ఉండటం లేదంటూ తమిళనాడు ప్రభుత్వం మద్రాసు హైకోర్టులో నాలుగు రోజుల క్రితమే వాదనలు వినిపించాయి. ఆస్తినష్టం జరగకుండా ముందస్తుగా సభల నిర్వాహకుల నుంచి డిపాజిట్లు వసూలు చేయాలంటూ హైకోర్టు ఆదేశించింది. బహిరంగ సభలు, ఊరేగింపులు తదితర సందర్భాల్లో మార్గదర్శకాలపై నివేదిక సమర్పించాలంటూ ధర్మాసనం ఆదేశించినా, సరైన జాగ్రత్తలు తీసుకోలేదనడానికి కరూర్ ఉదంతమే సాక్ష్యం. కరూరులో అభిమానులు రాత్రి 7.30 గంటలకు విజయ్ వచ్చేవరకూ ఎండలో, కనీసం తాగునీళ్లిచ్చే దిక్కులేక, ఆహారం లేక అలమటించాల్సి వచ్చింది. 10 వేల మంది సభకు వస్తారని నిర్వాహకులు అనుమతి తీసుకుని, 30 వేల మందికిపైనే మూడు జిల్లాల నుంచి సమీకరించారు. విజయ్ ను దగ్గర నుంచి చూడాలంటూ కొందరు అభిమానులు చెట్టు ఎక్కగా, ఆ చెట్టు కొమ్మ విరిగిపడటమే తొక్కిసలాటకు కారణమని చెబుతున్నారు. నీరసంగా ఉన్న అభిమానుల కోసం విజరు

తన కాన్వాయ్ నుంచి నీళ్ల సీసాలు విసరడం, కొందరు అత్యుత్సాహంతో కాన్వాయ్ వద్దకు తోసుకెళ్లడమూ గందరగోళానికి కారణమైందంటున్నారు. భారీ సంఖ్యలో అభిమానులు చేరుకోవడం, నిర్వాహకులు, స్థానిక అధికారుల మధ్య గందరగోళం, నిర్వహణాలోపమే ఘటనకు ప్రధాన కారణం. వెనువెంటనే సంఘటనా స్థలానికి సిఎం వచ్చి, పరామర్శించడం, ప్రభుత్వ యంత్రాంగాన్ని పరుగులు పెట్టించడం, మృతదేహాలకు వెంటనే పోస్టుమార్టం నిర్వహించి కుటుంబాలకు అందించడం, నష్టపరిహారం ప్రకటించడం ఉపశమనం కలిగించేవే! రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటిస్తోంది. పరిహారం ప్రకటించిన విజయ్ బాధిత కుటుంబాలను పరామర్శించ కుండా వెనుదిరగడమూ చర్చనీయాంశమైంది. దీనిని మద్రాస్ హైకోర్టు కూడా తప్పు పట్టింది. ఇక వారే సిబిఐ విచారణ కోరడం మరీ దారుణం. ఆయన కానీ, వారి పార్టీ నాయకులు గానీ క్షతగాత్రులకు వైద్యమందించిన ఆసుపత్రులకైనా వెళ్లకపోవడం శోచనీయం. రాజకీయ సభలైనా, మతపరమైనవైనా, ఏ కార్యక్రమమైనా? అక్కడికి వచ్చే ప్రజల ప్రాణాలను కాపాడి, క్షేమంగా ఇళ్లకు చేర్చాల్సిన బాధ్యత నిర్వాహకులదే. ఇరుకుగా ఉండే ప్రదేశాలను జనాకర్షణ కలిగిన నేతల భారీ సభల కోసం, రోడ్‌షోల కోసం వినియోగించకుండా, విశాల ప్రదేశాల్లోనే సభలు నిర్వహించేలా చూడటం అవసరం. పదుల సంఖ్యలో అమాయక ప్రజల మరణానికి కారణమైన ఇటువంటి తొక్కిసలాట ఘటనల సందర్భంగా జరిగిన నిర్వహణ వైఫల్యాలు, పాలనా యంత్రాంగం లోపాలు వంటివి సమీక్షించి, తగు చర్యలు తీసుకోవడం ద్వారా ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. మద్రాస్ హైకోర్టు సూచనల మేరకు ఇలాంటి ర్యాలీలపై నిషేధం విధించాలి. అప్పుడే కొంతవరకైనా మేలు కలుగుతుంది. జనాలు కూడా వేలం వెర్రిలాగా ర్యాలీలకు, సభలకు వెళ్లకుండా ఉండడం కూడా మంచిది.

# కొవ్వూరు లో పర్యటించిన బ్రెజిల్ ప్రతినిధులు

## ప్రకృతి వ్యవసాయం, వినూత్న పద్ధతులు రైతు సాధికారతపై ప్రత్యక్ష అనుభవాలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం కాపవరం ప్రకృతి వ్యవసాయంపై పరిశోధనలకు బ్రెజిల్ బృందం శనివారం కాపవరంలో ప్రకృతి వ్యవసాయ పంటలను పరిశీలించారు వ్యవసాయం, వినూత్న పద్ధతులు రైతు సాధికారతపై ప్రత్యక్ష అనుభవాల కోసం బ్రెజిల్, యు.ఏ.ఈ., శ్రీలంకకు చెందిన 30 మంది ప్రతిష్టాత్మక నిపుణుల బృందం ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించారు. ఈ పర్యటనను రైతు సాధికార సంస్థ నౌ భాగస్వాములు సంయుక్తంగా నిర్వహించారు. నౌ సంస్థ స్థిరమైన పునరుత్పత్తి వ్యవస్థలను సాధించడానికి కంపెనీలకు మద్దతుగా పనిచేసే వ్యాపారవేత్తల నిపుణుల గ్లోబల్ అలయన్స్. ఈ సంస్థను జర్మనీకి చెందిన అంతర్జాతీయ వ్యాపారవేత్త వాల్టర్ లింక్ స్థాపించగా, ఆయన ప్రస్తుతం స్థాపక సీఈఓ గా కొనసాగుతున్నారు. ఆయన స్వయంగా ఈ ప్రకృతి వ్యవసాయ క్షేత్ర పర్యటనల్లో పాల్గొన్నారు. ఆయనతో పాటు ప్రధాన బృంద సభ్యులు, బ్రెజిల్ మంత్రిత్వ శాఖకు చెందిన వివియన్, సాంద్రో కూడా పాల్గొన్నారు.పర్యటనలో భాగంగా ప్రతినిధుల బృందాన్ని రెండు గ్రూపులుగా విభజించారు. ఈ బృందాలు తూర్పు గోదావరి జిల్లాలోని ముక్కమాల కాపవరం గ్రామాలను సందర్శించి, రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న "ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం " వినూత్న నమూనాలు సామూహిక ఆధారిత విధానాలను పరిశీలించారు. కొవ్వూరు మండలం,కాపవరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ 9 సార్వత్రిక సూత్రాల చక్రంవాటి అమలును పరిశీలించింది. రైతులు క్షేత్ర స్థాయిలో ఆ సూత్రాలను పాటించడం వల్ల వచ్చిన మార్పులు, ఫలితాలు గురించి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. దేశీ విత్తనాల పాత్ర, గట్టు విస్తరణ ద్వారా రైతులు పంట వైవిధ్యం పెంచి అదనపు ఆదాయం పొందుతున్న విధానం ప్రతినిధులను ఆకట్టుకుంది. డ్రోన్‌లను వినియోగించి ఎకరానికి కేవలం 12 లీటర్ల ఇన్పుట్లతో రోజుకు 30%-%40 ఎకరాలకు స్ప్రే చేయగల సాంకేతికతను పరిశీలించారు. రైతులు ప్రధాన పంటలతో పాటు అంతర పంటలను సమీకరించి పెట్టుబడిపై మూడు రెట్లు ఆదాయం పొందుతున్న నమూనాను వారు ప్రశంసించారు. అనంతరం సత్యనారాయణ నిర్వహిస్తున్న 13 ఎకరాల హార్టికల్చర్ పాలీక్రాపింగ్ క్షేత్రాన్ని ప్రతినిధులు సందర్శించారు. అక్కడ ప్రకృతి వ్యవసాయ సూత్రాలను క్రమంగా అనుసరించడం, సౌరశక్తి వినియోగం ద్వారా చీడపీడల నియంత్రణలో ఆధునిక సాంకేతికతను ప్రయోగించడం, మరియు పంట వైవిధ్యంతో సస్యశ్యామలంగా కనిపిస్తున్న పొలం అడవిని తలపిస్తోందని బృందం ప్రశంసలు తెలిపింది. సైన్స్ అండ్ అకాడమీ థీమాటిక్ లీడ్ సుధాకర్ నేతృత్వంలో ప్రతినిధులు రైతు శాస్త్రవేత్తలతో పంట ఆరోగ్యం, నేల ఆరోగ్యం, చీడపీడల నియంత్రణ, పంట వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై చర్చించారు. బ్రిక్స్ రిఫ్రాక్టోమీటర్ ద్వారా మొక్కల ఆరోగ్యం, పోషకాలను తెలుసుకునే విధానాన్ని పరిశీలించారు. అనంతరం ప్రతినిధులు స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశమై, ప్రకృతి వ్యవసాయాన్ని కొనసాగించడంలో వారు పోషిస్తున్న కీలక పాత్రను






ప్రశంసించారు. అనంతరం ధర్మవరం గ్రామంలో పి. గోపాలకృష్ణ యొక్క "ఎనీ టైమ్ మనీ" నమూనా ఆకుల వీర మణికంఠ నిర్వహిస్తున్న డ్రం సీడర్ వరి సాగును సందర్శించారు. బ్రెజిల్ ప్రతినిధులు ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం పునరుద్ధరణ, రైతుల సాధికారత ఆధునిక సాంకేతికతల సమన్వయంపై ప్రత్యక్ష అనుభవాలు పొందారు. ఈ నమూనాలను ప్రపంచవ్యాప్తంగా విస్తరించగలిగే మోడళ్లుగా బృందం అభినందించింది.ఈ పర్యటన విజయవంతం కావడానికి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుధాకర్, జాకీర్, స్వాతి, హుమయున్, ప్రకాష్, హేమ సుందర్, మధుమోహన్ (అగ్రికల్చర్ ఆఫీసర్), నాగ ప్రమీల రాణి, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ తాతారావు, జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు, ఉప వ్యవసాయ సంచాలకుడు శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి గంగాధర్ రావు ఇతర క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# ముద్రగడ పద్మనాభం ని కలిసిన కొవ్వూరు వైసీపీ నేతలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం, ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడగిరి బాబును మర్యాద పూర్వకంగా కలిసిన నేతలు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ సీఎం గా చేయడమే మన అందరి కర్తవ్యమని మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభ రెడ్డి అన్నారు. తనను కలవడానికి వచ్చిన నాయకులతో ముద్రగడ కాసేపు ముచ్చటించారు.మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబును కొవ్వూరు నియోజకవర్గం వైసీపీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసినారు కలిసిన వారిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ శాసన సభ్యులు రౌతు సూర్య ప్రకాశ రావు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వైఎస్ఆర్సిపి ప్రచార కమిటీ మాజీ అధ్యక్షులు తోట రామకృష్ణ, ఎంపిపి దుర్గారావు, రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. వైఎస్ఆర్సిపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు ముద్రగడ పద్మనాభం సంపూర్ణమైన ఆరోగ్యంతో ఉన్నారని, ఆయన పూర్తిస్థాయిలో కోలుకున్నారని, వైద్య నివేదికలన్నీ పరీక్షించడం జరిగిందని డాక్టర్ గూడూరి అన్నారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడం చాలా ఆనందాన్నిచ్చిందని డాక్టర్ గూడూరి అన్నారు.

శనివారంశనివారం కిర్లంపూడి లో మాజీమంత్రి పీఏసీ సభ్యులు ముద్రగడ పద్మనాభం ను మర్యాదపూర్వకంగా కలిసిన రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, వైఎస్సార్సీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ రౌతు సూర్యప్రకాష్ రావు , తూర్పుగోదావరి జిల్లా మాజీ ప్రచార కమిటీ అధ్యక్షుడు తోట రామకృష్ణ, దేవరపల్లి ఎంపీపీ కుప్పాల దుర్గారావు, పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, నిడదవోలు మరియు కొవ్వూరు నియోజకవర్గ పరిశీలకులు గిరిజాల బాబు, రాజమండ్రి పార్లమెంట్ ఇంచార్జ్ ఇంచార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, వైఎస్సార్సీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ రౌతు సూర్యప్రకాష్ రావు ,తూర్పుగోదావరి జిల్లా మాజీ ప్రచార కమిటీ అధ్యక్షుడు తోట రామకృష్ణ, దేవరపల్లి ఎంపీపీ కుప్పాల దుర్గారావు, పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, నిడదవోలు మరియు కొవ్వూరు నియోజకవర్గ పరిశీలకులు గిరిజాల బాబు, వైఎస్సార్సీపీ సెంట్రల్ వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఇంటలెక్చువల్స్ ఫోరం కార్యదర్శిన బండి అబ్బులు, కొవ్వూరు టౌన్ అధ్యక్షులు చిట్టూరి అన్నవరం, కొవ్వూరు మండల అధ్యక్షులు వెంపాటి సురేష్, రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ సెక్రెటరీ సుంకర సత్యనారాయణ, రాజమండ్రి మాజీ కార్పొరేటర్లు మానే దొరబాబు, వాకచర్ల కృష్ణ, నాయకులు సుంకర అంజిబాబు, వంకాయల సత్తిబాబు, పెదిరెడ్ల శ్రీను, కే ప్రసాద్, రాష్ట్ర మైనారిటీ వింగ్ సెక్రెటరీ అమానుల్లా బేక్ పట్టిసీమ ప్రెసిడెంట్ మైగాపుల దుర్గాప్రసాద్, కొవ్వూరు మాజీ ఏఎంసీ డైరెక్టర్ సుంకర రంగబాబు, తాళ్లపూడి మండలం కాపు సంఘం అధ్యక్షులు నామా ప్రకాశం పాల్గొన్నారు .




# కొవ్వూరు బస్టాండ్ కు రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు బస్టాండ్ కు రాష్ట్ర స్థాయి స్వచ్ఛ బస్టాండ్ జాబితాలో ద్వితీయ స్థానం సాధించిందని ఈ విషయాన్ని శనివారం డిపో మేనేజర్ ఎన్ అభిరామ్ నాయక్ వెల్లడించారు ఆయన మాట్లాడుతూ గతంలో డిపో మేనేజర్ వైవియన్ కుమార్ చేసిన కృషి ఫలితంగా ఈ అవకాశం లభించిందని ఆయన పేర్కొన్నారు భవిష్యత్తులో మొదటి స్థానంలో నిలబెట్టేయడానికి కృషి చేస్తానని డిఎం తెలియజేశారు.




# మార్కాపురంలో అక్టోబర్ 7న వాల్మీకి జయంతి వేడుకలు

## - ఆహ్వాన కరపత్రం విడుదల చేసిన ఆలయ కమిటీ

**మార్కాపురం, అక్టోబర్ 4: నీలగిరి వార్తా ప్రతినిధి :**

తర్లుపాడు రోడ్డులో నూతనంగా నిర్మించిన శ్రీ వాల్మీకి మహర్షి దేవస్థానంలో అక్టోబర్ 7న మంగళవారం వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించనున్నట్టు దేవస్థాన కమిటీ ప్రకటించింది. ఈ సందర్భంగా శనివారం కమిటీ సభ్యులు ఆహ్వాన పోస్టర్‌ను విడుదల చేశారు.జయంతి సందర్భంగా ఉదయం 8 గంటలకు అభిషేకం, పూజా కార్యక్రమం, 10 గంటలకు సి.పి.ఐ. ఆఫీస్ వద్ద సభ, 1 గంటకు అన్నదానం, సాయంత్రం 4 గంటలకు నాలుగు మాడ వీధులలో వాల్మీకి చిత్రపటంతో ఊరేగింపు, కోలాట ప్రదర్శనలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాఘవ, మీనిగ పవన్ కళ్యాణ్ నేతృత్వం వహించనున్నారు.ఈ వేడుకలకు దాతలుగా మాగి పోలయ్య, బోగెం రంగస్వామి, దయ్యాల నాథ గురుబ్రహ్మం, భూపని నాగయ్య, అచ్చమ్మ కుటుంబం, మండ్లా రాము %ు% సరస్వతి, మండ్లా కాశయ్య %ు% సుబ్బలక్ష్మి, బండపల్లి వెంకట నారాయణ పాల్గొన్నారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నల్లబోతుల మల్లికార్జున, నల్లబోతుల కొండయ్య, నల్లబోతుల అచ్చయ్య, మండల శివప్రసాద్ (బిజెపి), భోగం కాటంరాజు, దయ్యాల గురుబ్రహ్మం (సర్పంచి), మండ్లా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అన్ని వర్గాల భక్తులు పాల్గొని మహర్షి వాల్మీకి ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.



# శాసనసభ్యులు మదన మోహన్ కు దసరా శుభాకాంక్షలు తెలియజేసిన

### మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్.

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్మ సాయిబాబా

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ కు శుభాకాంక్షలు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా నాగం గోపి సుభాష్ అప్ప పలువురు పాల్గొన్నారు



## మంత్రి శ్రీధర్ బాబు ను, మైనంపల్లి హన్మంత్ రావ్ ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన బొంగునూరి కిషోర్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్**

దసరా పర్వదిన సందర్భంగారాష్ట్ర యువనాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి శనివారం ఐటి శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు నుఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హన్మంత్ రావ్ తో కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా నవరాత్రి వేడుకలను పురస్కరించుకుని దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉంటుందని, చేపట్టే ప్రతి పనిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆనంద్, సొసైటీ చైర్మన్ నరేందర్ రాజు, కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ కి దసరా శుభాకాంక్షలు తెలిపిన ఆలయ కమిటీ సభ్యులు

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో గల శ్రీ నల్లగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం అడ్వైజర్, కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ కి ఆలయ కమిటీ సభ్యులు దసరా శుభాకాంక్షలు తీయజేశారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు శ్రీ శ్రీ నల్లగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి భక్తుల నడక మార్గం కొరకు మెట్లు నిర్మిస్తానని కూన శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ నల్లగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ ఇంద్రసేన గుప్తా, ఆర్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఎన్ శ్రీరాములు, ఉపాధ్యక్షులు ఈ సురేష్,కోశాధికారి ఎం నర్సీమ్మ రెడ్డి,కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు వరం ఉచిత వైద్య శిబిరం

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నందు "ఇస్మాయిలీ సివిక్" ఆధ్వర్యంలో ఇస్మాయిల్ కౌన్సిల్ ఫర్ సికింద్రాబాద్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు వరం... ఉచిత వైద్య శిబిరం అని అన్నారు. అనేక సంవత్సరాలుగా ఈ ఉచిత వైద్య శిబిరాలతో నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తున్న ఇస్మాయిల్ సివిక్ సంస్థకు నా ప్రత్యేక అభినందనలు. రానున్న రోజుల్లో కూడా నిరుపేదలకు వైద్య సేవలు అందించేందుకు మరిన్ని శిబిరాలను "ఇస్మాయిలీ సివిక్" ఏర్పాటు చేయాలని, వారికి మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు పదికి పైగా ఆస్పత్రులు పాల్గొని దాదాపు 400 మంది నిరుపేదలకు తమ వైద్య సేవలను అందించారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితాశ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు జంధా కుమార్, సంగీతా రెడ్డి, వేణు యాదవ్, ఇస్మాయిల్ కౌన్సిల్ ఫర్ సికింద్రాబాద్ అధ్యక్షులు ఇక్బాల్ మందని తదితరులు పాల్గొన్నారు.




# శ్రీశ్రీశ్రీ నకులేశ్వరీదేవి సిద్ధిపీఠం ఆధ్వర్యంలో కోటి దీపోత్సవం కు ముస్తాబావుతున్న గాజులరామారం

### - ఈ నెల 24 నుండి 28 తేది వరకు కోటి దీపోత్సవం

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్**

గాజులరామారం లోని భారత్ పెట్రోల్ పంప్ ప్రక్కన నిరంజని గ్రౌండ్, కైలాస్లు లో స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ విశ్వావసు నామ సంవత్సర దక్షిణాయణం శరత్ ఋతువు ఈ నెల 24 వ తేది నుండి 28 వ తేదీ వరకు 4 రోజుల పాటు జరిగే కోటి దీపోత్సవం కు కుత్బుల్లాపూర్ లోని గాజులరామారం ముస్తాబావుతుంది. మొదటి రోజు 24-10-2025 శుక్రవారం రోజున సా? 4గం?లకు శ్రీ లక్ష్మీనర్సింహస్వామి కళ్యాణం,25-10-2025 శనివారం రోజున శ్రీ శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణం,26-10-2025 ఆదివారం రోజున శ్రీ చిత్తారమ్మదేవి లక్ష గాజుల అర్చన,27-10-2025 సోమవారం రోజున శ్రీ శివపార్వతుల కళ్యాణం,28-10-2025 మంగళవారం రోజున శ్రీ వల్లీదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం, నిర్వాహస్తున్నట్లు శ్రీ శ్రీ శ్రీ నాకులేశ్వరి సిద్ధిపీఠం ఫౌండర్ మరియు ఛైర్మెన్ తిరునగిరి నరేంద్ర ఆచార్యులు తెలిపారు. నీలగిరి వార్త తో మాట్లాడుతూ ఈ కార్యక్రమములో నిత్య దీపోత్సవం, దేవతార్చనలు, అభిషేకాలతో పాటుగా ఉ? 9 గం?ల నుండి 12 గం?ల వరకు హెూమాలు కూడా విశేషముగా నిర్వహించబడుతయాని అన్నారు.మహా రుద్రహెూమం (ఉ?9 గం?) గ్రహదోషాల నివారణకు, ఏలినాటికభము అనంతవన ప్రమాదాల సమస్యలతో బాధపడుతున్నవారు మృత్యుసంబంధిత దోషాలు, ఆయున తారకు రు గోమం నిర్వహింస్తున్నామన్నారు సుదర్శనసోమం (ఉ? 10గం) నరదృష్టి ప్రభావంచేత వ్యాపారంలో సమస్యలు ఎదుర్కొంటున్నవారు ఉన్నత విద్యా, ఉద్యోగం కొరకు ప్రయత్నిస్తున్నవారు, సుదర్శనహెూమం ద్వారా సంపూర్ణమైన ఫలితాన్ని పొందవచ్చుఅని తెలిపారు.సంతాన సాశుపత హెూమం రాహు కేతు: (ఉ?11గం) కాలసర్పదోషనివారణకై జాతకంలో వివాహ, ఉద్యోగ, సంతాన, సమస్యలతో బాధపడుతున్న వారికి శుభఫలితాలు రావడానికి సర్ప, సుబ్రహ్మణ్య మానసాదేవి హెూమాలు నిర్వహించబడుతాయని ఆయన అన్నారు ఈ ప్రసిద్ధమైన హెూమకార్యక్రమంలో పరిమిత సంఖ్యలో భక్తులను తీసుకొనబడును. అవకాశం కోసం చూస్తున్నవారు ముందుగా సంప్రదించి నమోదుచేసుకోగలరు.

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద కు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్**

విజయదశమి పర్వదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి హ్యాట్రిక్ ఎమ్మెల్యే అయిన శ్రీ కేపీ వివేకానంద ని జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్ మరియు విజయరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విజయదశమి పండుగ చెడు పై మంచి గెలుపును సూచించే శుభదినమని, ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వివేకానంద గారి నాయకత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వేగంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండే వివేకానంద గారి సేవలు ఆదర్శప్రాయమని వారు కొనియాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద కూడా అందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల ఆశీస్సులతోనే ఈ స్థాయికి చేరుకున్నానని, ఇకముందు మరింత ఉత్సాహంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## గ్యార్మి ఉత్సవాలలో పాల్గొన్న కొలుకుల జైహింద్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్**

షేక్ ఫిరోజ్ ఆధ్వర్యంలో గ్యార్మి ఉత్సవాలను పురస్కరించుకుని బి ఆర్ ఎస్ నాయకులు కొలుకుల జైహింద్ జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహ కల్ప కాలనీ దర్గ ను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కొలుకుల జైహింద్ మాట్లాడుతూ జగద్గిరిగుట్ట డివిజన్ సర్వమతాల కు నిలయమన్నారు . మతసామరస్యాలకు ప్రతీకగా వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ సాజిద్. ప్రభాకర్. సయ్యద్ సయ్యద్ మాజీద్.. మోజస్. ఫిరోజ్. ఆనంద్. రాజు. శ్రీనివాస్



## కోలన్ హన్మంత్ రెడ్డి ని కలిసి విజయ దశమి శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ ప్రతినిధులు

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు శనివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం హన్మంత్ రెడ్డి ప్రజలందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ: సంతోషాలతో జీవించేలా ఆ దుర్గా మాత ఆశీర్వదించాలని ప్రార్థించారు. చెడు పై మంచి సాధించిన విజయమే దసరా పండుగ అని చెడు పై పోరాడి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి మనందరం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, డి సి సి ఉపాధ్యక్షులు దమ్మని శ్రావణ్ కుమార్ ముదిరాజ్, మేడ్చల్ మల్కాగిరి కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్రల సదానందం, బహదూరుపల్లి మాజీ సర్పంచ్ మైసీగారి శ్రీనివాస్, ఎన్ ఎమ్ సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తగూడెం యాదగిరి, శంబిపూర్ శంకర్, కొత్తగూడెం లక్ష్మీ నారాయణ, బల్లెం.శ్యామ్, జె ఆనంద్, పి. గోపాల్, సంతోష్ మరియు తదితరులు పాల్గొన్నారు.




## దుర్గామాత నిమర్జన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్**

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శ్రీరామ్ నగర్ బి, చంద్రగిరి నగర్ లో శ్రీ దుర్గామాత నిమర్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారి నిమర్జనంలో ముఖ్యతిధిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు...అనంతరం శ్రీరామ్ నగర్ బి, చంద్రగిరి నగర్ లో కాలనీ వాసులు మాజీ ఎమ్మెల్యే ని శాలువాతో సత్కారించారు..ఈ కార్యక్రమంలో గుమస్తా మధుసూదన్, రఘు రెడ్డి, దేవరాజ్, సురేందర్, జహంగీర్ భాయ్, నరసింహ, మూతి శ్రీనివాస్ యాదవ్, కావలి శ్రీనివాస్, రమేష్ మంజూల్కర్, సంతోష్, సతీష్, నరేందర్ రెడ్డి, నిర్మల్ కుమార్, వినీత్ రెడ్డి, పంచ నరేందర్, మరియు భక్తులు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కామారెడ్డి జీజీహెచ్?లో ఒకరి మృతి

### - వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటున్న బంధువులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి జీజీహెచ్?లో ఓ వృద్ధుడు మృతి చెందాడు. వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించి సకాలంలో వైద్యం అందించకపోవడంతోనే మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారకామారెడ్డి జీజీహెచ్?లో శనివారం ఓ వృద్ధుడు మృతి చెందాడు. అయితే వైద్యుల నిర్లక్ష్యంతోనే అతడు మృతి చెందాడని బంధువులు ఆరోపించారు. బాధితుల కథనం ప్రకారం,కామారెడ్డి పట్టణానికి చెందిన ఎంబరి తిరుపతి(55)ని కుటుంబ సభ్యులు శనివారం మధ్యాహ్నం 1 గంటలకు జీజీహెచ్?కు తీసుకొచ్చారు. బీపీ, షుగర్ ఎక్కువ కావడంతో అప్పటికే ఆయన పరిస్థితి ఆందోళనకరంగా మారిందని దీంతో ఆస్పత్రిలో అడ్మిట్? చేసుకోవానలి డ్యూటీ డాక్టర్?ను రోగి కుటుంబసభ్యులు కోరారు. అయితే ఐసీయూలో బెడ్స్ ఖాళీగా లేవని ఆయనను అడ్మిట్ చేసుకోలేదు. కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా ఐసీయూలో బెడ్లు ఖాళీగా కనిపించగా వైద్యుడిని నిలదీశారు.కాని పేషంట్?కు కాన్సంట్రేటర్ ఆక్సిజన్ కావాల్సి ఉందని, ఐదు నెలలుగా ఆస్పత్రిలో కాన్సంట్రేటర్ ఆక్సిజన్ అందుబాటులో లేదని సాయంత్రం 5గంటలకు డ్యూటీ డాక్టర్? సమాధానమిచ్చారు. కాసేపటికే తిరుపతి మృతి చెందాడు. దాంతో బాధిత కుటుంబ సభ్యులు వైద్యుడితో వాగ్వాదానికి దిగారు. బెడ్స్ ఖాళీగా ఉన్నా లేవని ఎందుకు నిర్లక్ష్యం చేశారని నిలదీశారు. ఐదు గంటలుగా అడ్మిట్ చేసుకోకపోవడంతో పేషంట్ మృతి చెందిన విషయమై డ్యూటీ డాక్టర్?ను వివరణ కోరగా.. ఆస్పత్రిలో ఒక్క పేషంట్?తోనే ఉంటామా.. మిగితా పేషంట్లను ఎవరు చూస్తారు.. అంటూ ఆయన నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. కాన్సంట్రేటర్? ఆక్సిజనల్? లేదని కూడా సంబంధిత ఇన్?ఛార్జి వైద్యుడు చెప్పాడని డ్యూటీ డాక్టర్? చెప్పగా.. ఇన్?ఛార్జి మాత్రం డ్యూటీ డాక్టర్?కే అంతా తెలుసని చెప్పడం కొసమెరుపు. ఇలా ఒకరిపై ఒకరు నెపాన్ని నెట్టుకుంటూ తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఆస్పత్రిలో వైద్యుల నిర్లక్ష్యం రోజురోజుకూ పెరిగిపోతోందని రోగుల బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా దుర్గామాతల నిమజ్జనం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త**



దసరా నవరాత్రుల్లో భాగంగా దుర్గామాతలను శరన్నవరాత్రులు కొనియారిన భక్తులు గత రెండు రోజుల నుండి దుర్గామాతల నిమజ్జనం కామారెడ్డి పట్టణంలో కొనసాగుతుంది దీనికి గాను పట్టణంలోని ప్రధాన కూడలిలో, ముఖ్యమైన చోట్ల పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. దుర్గామాత యొక్క మాలదారులు సాములు భజనలతో ఆటపాటలతో పురవీధుల్లో పట్టణంలో అన్ని మండపాల కమిటీ సభ్యులు కలిసి టేక్రియల్ పెద్ద చెరువులో దుర్గామాతల నిమజ్జనం చేశారు. బందోబస్తు లో భాగంగా ఏఎస్పీ చైతన్య రెడ్డి సిఐ నరహరి ,ఎస్సై రంజిత్ , తదితరులు పోలీస్ సిబ్బంది బందోబస్తులో భాగంగా విధి నిర్వహణలో పాల్గొన్నారు, దుర్గామాతల శివయాత్రలో పట్టణ ప్రజలు ప్రముఖ నాయకులు సామి మాలదారులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో వాకర్స్ కు అవగాహన

దేవరకొండ నీలగిరి వార్త

లయన్స్ క్లబ్ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏకే సింగ్ ఆదేశాల మేరకు తొమ్మిది రోజులు కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించడంతో శనివారం లయన్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో వాకర్స్ ను కలిసి వారితో చర్చించి ఆరోగ్య జాగ్రత్తలు మానసిక ఒత్తిడి జయించడం కోసం ధ్యానం తదితర వాటిని పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ఆయుష్షను పెంపొందించుకోవడం కోసం నియమ నిబంధనలు పాటిస్తూ ఆరోగ్య జీవితం పాటించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లకుమారపు మల్లయ్య, కోశాధికారి కొండూరు ఆంజనేయులు, జెడిసి వనం శ్రీనివాసులు, లయన్స్ డిసి గాజుల రాజేష్, వస్కుల సత్యనారాయణ , శిరందాసు కృష్ణయ్య, రాము చౌహన్ గోవిందు కొండయ్య, వెంకటేశ్వరరావు, ఈడంరాములు, వాకర్స్ గుర్రం రవి, చిత్రాల శ్రీనివాసులు, పాండు, నీల బిక్షమయ్య, తడకమళ్ళ యాదయ్య, కుంచకూరి సురేష్, గంజి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.




# దామన్న ఆశయ సాధనకు కృషి

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు విస్మరించ లేనివి

రాజకీయాలలో,ప్రజా జీవితంలో ఆయనకు ప్రత్యేక స్థానం

ఆటుపోట్లను అధిగమించి కాంగ్రెస్ పార్టీ జెండాను రెప రెప లాడించిన ఘనత ఆయనది

ఆస్తులు కర్పూరంలా కరిగి పోయినా క్యాడర్ ను లీడర్ ను పార్టీనీ కాపడుకున్న నాయకుడు

1994 ప్రాంతంలో ఆయన తనకు అందించిన చేయూత ఎప్పటికీ మరువలేను

-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట

దివంగత కాంగ్రెస్ నేత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆశయ సాధనకు అవిరళ కృషి చేస్తానని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవల మరణించిన దివంగత నేత ఆర్.దామోదర్ రెడ్డి అంత్యక్రియల నిమిత్తం ఆయన శనివారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి చేరుకున్నారు. దివంగత నేత దామన్న పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి విస్మరించలేనిదని ఆయన కొనియాడారు. అన్ని రకాల ఆటుపోట్లను అధిగమించి కాంగ్రెస్ జెండాను రెప రెప లాడించిన ఘనత ఆయనకు దక్కిందన్నారు. వ్యాపారదృక్పథంతో రాజకీయాలు నెరుపుతున్న ఈ రోజుల్లో పార్టీని పార్టీ యంత్రాంగాన్ని కాపాడుకునేందుకు సొంత ఆస్తులను కర్పూరంలా కరిగించుకున్న మహానేత దామోదర్ రెడ్డి అని ఆయన



పేర్కొన్నారు. రాజకీయాలతో పాటు ప్రజాజీవితంలో ఆయనది ప్రత్యేక స్థానమన్నారు.తాను తొలిసారి 1994 ప్రాంతంలో శాసనసభ్యుడిగా ఓటమి చవి చూసినప్పుడు ఆనాటి తెలుగుదేశం, సిపిఎం వామపక్షాలు కోదాడ నియోజకవర్గం లో హింసాత్మక సంఘటనలతో పెట్రేగి పోతున్న తరుణంలో దివంగత దామోదర్ రెడ్డి అందించిన చేయూతను ఎప్పటికీ మరచి పోలేమన్నారు. అటువంటి మహానేత మననుండి నిష్క్రమించడం జీర్ణించుకోలేక పోతున్నామన్నారు.దివంగత నేత ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధిస్తూనే ఆయన ఆశయాలు ముందుకు తీసుకు పోయేందుకు సహచర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు, లోకసభ సభ్యులు పార్టీ యంత్రాంగంతో కలసి పనిచేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

# రావణ సంహార దహన కార్యక్రమం విజయవంతం

దేవరకొండ నీలగిరి వార్త

విజయదశమి పురస్కరించుకొని దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి రావణ సంహార దహన కార్యక్రమం విజయవంతం చేసినందుకు పట్టణ ప్రజలకు కమిటీ సభ్యులకు దాతలకు పురపాలక శాఖ కు రావణ దహన వేలంపాట ద్వారా దక్కించుకున్న దంపతులు కొంద్ర శ్రీశైలం మల్లేశ్వరి యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పగిడిమర్రి రఘురాములు మాట్లాడుతూ ఎంతో వైభవంగా కన్నుల పండుగగా సాగిన ఈ కార్యక్రమంలో హాజరైన ప్రజా ప్రతినిధులు పుర ప్రముఖులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పగిడిమర్రి రఘురాములు, కార్యదర్శి నక్క వెంకటేష్ యాదవ్, కోశాధికారి శిరందాసు కృష్ణయ్య ,తదితరులు పాల్గొన్నారు



# లోకల్ బాడీ ఎన్నికల దుష్ట మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ , జడ్పిటిసి & ఎంపీటీసీ ఎన్నికలపై

గుర్తింపు కలిగిన అన్ని రాజకీయ పార్టీ నాయకులతో ఎన్నికల ప్రవర్తననియమావళిసమావేశం

ఎన్నికల నియమావళి పై అవగాహన కల్పిస్తున్న ఎన్నికల అధికారులు

మునగాల ప్రతినిధి

నీలగిరివార్త: అక్టోబర్ 4

మునగాల:మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు లోకల్ బాడీ ఎన్నికల దృష్ట్యా మోడల్ కూడా కండక్ట్ విషయంపై జడ్పిటిసి ఆర్వో డి.ఈ.ఈ. పి ఆర్ వెంకట హర్ష, మునగాల మండల కేంద్రంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమావేశాన్ని నిర్వహించారు ఈకార్యక్రమానికి జడ్పిటిసి ఆర్వో డి ఈ ఈ పి ఆర్ వెంకట హర్ష, తహసిల్దార్ వి సరిత, ఎంపీడీవో కుంటల రమేష్ దీన్ దయాల్, సమక్షంలో గుర్తింపు పొందిన పొలిటికల్ పార్టీ నాయకులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి లోబడి పని చేయాలని అధికారులకు సహకరించాలని, ఈ సందర్భంగా కోరారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, ఏపీవో బుంగరాజు, ఏపీవో శైలజ, గుర్తింపు పొందిన పార్టీలు అధ్యక్ష కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ గనాయకులు కాసర్ల కోటేశ్వరరావు, బిజెపి పార్టీ నాయకులు బద్దిరాజు కృష్ణ ప్రసాద్, సిపిఎం పార్టీ నాయకులు స్టాలిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# పెద్ద రామాలయం దుర్గామాత శోభాయాత్ర

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ మల్లికార్జున స్వామి సీతారామచంద్రస్వామి పెద్దరామాలయం లో ప్రతిష్టించినటువంటి దుర్గామాత నవరాత్రులు పూర్తిచేసుకుని శనివారం శోభయాత్రను ఘనంగా నిర్వహించారు . దేవాలయం నుండి బయలుదేరిన శోభయాత్ర మహిళలు భజనలు కోలాటాలు పాటలతో పట్టణ పురవీధుల గుండా భక్తిశ్రద్ధలతో శోభాయాత్రను సాగింది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పగిడిమర్రి రఘురాములు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా దేవాలయంలో దుర్గామాత నవరాత్రులు నిర్వహించి శోభాయాత్ర నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్క వెంకటేష్ యాదవ్ ,తో పాటు కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి మన సత్తా చాటాలి

## - మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 4

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మిర్యాలగూడ బీఆర్ఎస్ కార్యాలయంలో మిర్యాలగూడ మండల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహణ..

మిర్యాలగూడ టౌన్ రెడ్డికాలనీ బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయములో మిర్యాలగూడ మండల పార్టీ కమిటి ఆధ్వర్యములో విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశము నిర్వహించారు.. ఈ సమావేశానికి మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు హాజరై మిర్యాలగూడ మండల, గ్రామ కమిటి కార్యకర్తలనుద్దేశించి ప్రసంగిస్తూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, విభేదాలను పక్కన పెట్టి సర్పంచ్, ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ తెలిపారు.. ఇందుకోసం కార్యకర్తలంతా సమష్టిగా ముందుకెళ్లాల్సిన అవసరముంది.. స్థానిక సంస్థల ఎన్నికలను నాయకులు, కార్యకర్తలు ఆషామాషీగా తీసుకోవద్దని, రాత్రిబవంళ్లు కష్టపడి పనిచేస్తేనే మన లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మన పార్టీ గెలువకుండా కార్యకర్తలను ఇబ్బంది పెట్టడానికి కాంగ్రెస్ పార్టీ ఇబ్బందులకు గురిచేసే అవకాశమున్నదని పేర్కొన్నారు. మనమంతా ధైర్యంగా ముందుకెళ్లి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను కైవసం చేసుకోవల్సిన అవసరం ఉందని తెలిపారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబెట్టాలని సూచించారు.. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీని గెలిపించి తప్పుచేశామని ప్రజలు పశ్చాత్తాపపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. అ ెస ం బ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీనీ సక్రమంగా అమలు చేయలేదని తెలిపారు. ముఖ్యంగా రైతులు యూరియా కోసం అల్లాడుతున్నారని ఒక్క యూరియా బస్తా కోసం రోజుల తరబడి సహకార సంఘాల ఎదుట నిలబడుతున్నారని పేర్కొన్నారు. పింఛన్లు పెంచలేదని, రుణమాఫీ చేయలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఈ అవకాశాన్ని మనం అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేదన్నారు. కోర్టు ఆదేశాలతోనే ఎన్నికల నిర్వహణకు ముందుకొచ్చిందని, ఈ ఎన్నికల్లో కూడా ఆ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి నాయకుడు, కార్యకర్త కలిసికట్టుగా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని, పంతాలకు వెళ్లకుండా పార్టీని గెలిపించేందుకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు అన్నారు. కార్యక్రమములో .. తిప్పన





విజయసింహారెడ్డి అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి , చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి , జొన్నలగడ్డ రంగారెడ్డి మట్టపల్లి సైదులు, వెంకటరమణ చౌదరి పేలపోలు తిరుపతమ్మ గారు, అమరావతి సైదులు, నరసింహారెడ్డి,, బిక్షం, లలిత, రవీందర్, శంకర్ నాయక్, సైదా నాయక్ సైదా నాయక్ సూర్య నాయక్ వెంకట్రాం, మాంజా నాయక్ రమణ ధర్మానాయక్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి,, అశోక్ రెడ్డి, పులి జగదీష్, మాజీ ఎంపీటీసీలు మరియు మాజీ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రేపటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం ఒక ప్రకటనలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ఆధ్వర్యంలో శోభయాత్ర

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ఖిల్లా బజార్లో గల శ్రీ ఆంజనేయ స్వామి రమ సహిత సత్యనారాయణ స్వామి దేవాలయం దుర్గామాత శోభాయాత్ర కు ట్రాక్టర్ దాత లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర దేవరకొండ ప్రెసిడెంట్ ఇడం రాములు ట్రాక్టర్ ను అందించి శోభయాత్రకు సహకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఇడం రాములు యాదమ్మ లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దుర్గామాత శరన్నవరాత్రులు అనంతరం శోభయాత్రకు ట్రాక్టర్ ను దాతగా అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ మాకం చంద్రమౌళి, పులిజాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి దామోదర్ రెడ్డి కి ఘనంగా నివాళులు అర్పించిన ప్రముఖులు

**శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

నీలగిరి వార్త, సూర్యాపేట

దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అంత్యక్రియలు శనివారం సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని దామోదర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ప్రభుత్వ లాంఛనాలతో జరిగాయి. మంత్రులు,ప్రముఖులు నాయకులు పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున తరలి వచ్చి దివంగత నేతకు ఘన నివాళు లర్పించారు. ప్రజల కడసారి సందర్శనార్థం రాం రెడ్డి దామోదర్ రెడ్డి పార్థివ దేహాన్ని తుంగతుర్తి లోని వారి వ్యవసాయ క్షేత్రం లో ఉంచారు. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ, వృద్ధులు,వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లు దివంగత నేత దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దామోదర్ రెడ్డి కుమారుడు సర్వోత్తమ్ రెడ్డిని, కుటుంబ సభ్యులను ఓదార్చారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఎంపీ రఘు వీర్ రెడ్డి,ఎమ్మెల్యేలు మందుల సామేలు, ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జగదీశ్ రెడ్డి, బి లక్ష్మారెడ్డి , అనిల్ కుమార్ రెడ్డి, వేముల వీరేశం, యశస్విని రెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, చెవిటి వెంకన్న యాదవ్ మాజీ ఎంపీ హనుమంతరావు,మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్,ఇతర ప్రముఖులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి పార్థివ దేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు.తమ దివంగత నేత ను చివరి చూపు చూసేందుకు ప్రజలు,



అభిమానులు తండోపతండాలుగా వచ్చి నివాళులు అర్పించారు.అనంతరం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్ పి కే నరసింహ, ఆర్డీఓ వేణుమాధవ్ తదితరులు ఉన్నారు.

# అవకాశం ఇవ్వండి పోటీ చేస్తా

**- కొచ్చర్ల లక్ష్మణ్ మండల కాంగ్రెస్ నాయకులు**

మునగాలప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 4



మునగాల మండలం మాధవరం గ్రామానికి చెందిన కొచ్చర్ల లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మండల నాయకులు అవకాశం ఇస్తే జడ్పిటిసి గా పోటీ చేస్తానని మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా నేను ఎస్సీ (మాల) సామాజిక వర్గానికి చెందిన వాడిని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడిగా పనిచేస్తూ నేను మరియు నా కుటుంబం గడిచిన 15 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కి అనేక రకాలుగా ప్రత్యక్ష పరోక్ష రాజకీయ ఎన్నికలలో గడిచిన ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపుకై అహర్నిశలు కృషి చేశానని కావున మండల నాయకులు ,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నాకు అవకాశం ఇస్తే జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేసి మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పార్టీ పెద్దలను కోరారు.

# గుండె పోటుతో వ్యక్తి మృతి

నీలగిరివార్త, కొండమల్లేపల్లి



గుండెపోటుతో 26 సంవత్సరాల యువకుడు శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని చిన్నఅడిచెర్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని చిన్న అడిచర్లపల్లి గ్రామానికి చెందిన రావుల రవి (26 సంవత్సరాలు) తండ్రి కీర్తిశేషులు లక్ష్మయ్య కొండమల్లేపల్లి లోని కీర్తన గోల్డ్ ఫైనాన్స్ లో ఉద్యోగం చేస్తూ భార్య శివానితో కలిసి జీవనం కొనసాగిస్తున్నాడు. ఇదే క్రమంలో దసరా పండుగ వాళ్ళ అక్క అనిత, భార్య శివానితో కలిసి ఆనందంగా జరుపుకున్న తదుపరి భార్యను పుట్టింటికి, వాళ్ళ అక్కను దేవత పెళ్లి గ్రామానికి తన ద్విచక్ర వాహనంపై పంపించి వచ్చిన తర్వాత శుక్రవారం స్వగ్రామం చిన్న అడిచర్లపల్లిలో ఒంటరిగా తన ఇంటి మిద్దెపై పడుకున్నాడు. శనివారం రోజు ఉదయం వాళ్ళ అక్క ఫోన్ చేయగా స్పందించకపోవడంతో స్వగ్రామానికి వచ్చి చూడగా మిద్దె పై విగత జీవిగా పడి ఉన్నాడు. ఈ ఘటనకు సంబంధించి వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది. తన తమ్ముడు మృతికి సంబంధించిన వివరాలను దర్యాప్తు ద్వారా తెలపాలని మృతుడు రవి అక్క అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీరా రమేష్ తెలిపారు.

# తెలంగాణ స్థానిక ఎన్నికలు.. పోటీకి అనర్హులు వీరే!

**తెలంగాణలో స్థానిక ఎన్నికల నగారా**

**ఈ నెల 9 నుంచి ప్రారంభం కానున్న నామినేషన్ల స్వీకరణ**

**వెంటనే అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్**

**పోటీకి అనర్హుల జాబితాను ప్రకటించిన రాష్ట్ర ఎన్నికల సంఘం**

**ప్రభుత్వ ఉద్యోగులు, అంగన్వాడీ కార్యకర్తలు పోటీకి అనర్హులు**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 4

మునగాల:తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి మొదలైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం (ఈసీ) షెడ్యూల్ విడుదల చేయడంతో పల్లెల్లో రాజకీయ సందడి నెలకొంది. ఈ నేపథ్యంలో ఎన్నికల బరిలో ఎవరు నిలబడొచ్చు, ఎవరు నిలబడకూడదనే దానిపై ఈసీ కీలక మార్గదర్శకాలను జారీ చేసింది.రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన ప్రకారం, ఈ నెల 9వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. మొత్తం ఎన్నికల ప్రక్రియను నవంబర్ నెలలోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. షెడ్యూల్ విడుదలైన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) అమల్లోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు.ఈ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు ఉండాల్సిన అర్హతలను కూడా ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. నామినేషన్ల పరిశీలన నాటికి అభ్యర్థికి కనీసం 21 ఏళ్లు నిండి ఉండాలి. అంతేకాకుండా, వారు పోటీ చేస్తున్న వార్డు




లేదా గ్రామ పంచాయతీ పరిధిలో ఓటరుగా నమోదై ఉండటం తప్పనిసరి. సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి.వీరంతా పోటీకి అనర్హులు పలువురిని పోటీకి అనర్హులుగా ప్రకటిస్తూ ఎన్నికల సంఘం జాబితా విడుదల చేసింది. ఈ జాబితా ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక సంస్థలు లేదా ప్రభుత్వ ఎయిడెడ్ సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బంది పోటీ చేయడానికి వీల్లేదు. వీరితో పాటు అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ సేవకులు కూడా అనర్హులని స్పష్టం చేసింది. పార్లమెంటు లేదా అసెంబ్లీ చట్టాల ద్వారా ఏర్పడిన సంస్థల్లో పదవులు అనుభవిస్తున్న వారు కూడా ఎన్నికల బరిలో నిలబడరాదని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున, అక్రమ నగదు, మద్యం రవాణాను అడ్డుకునేందుకు అధికారులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు.

# పగడాల లింగమ్మ మృతి బాధాకరం

**పగడాల లింగమ్మ దశదిన కార్యక్రమానికి 50 కేజీల రైస్ అందజేసిన విజయరాఘవపురంఅంబేద్కర్ యువజనసంఘంసభ్యులు**

మునగాల: ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 04

మునగాల: మండలపరిధిలోని విజయరాఘవపురం గ్రామంలో మూడు దశాబ్దాల క్రితం స్థాపించబడిన అంబేద్కర్ యువజనసంఘం గ్రామ అభివృద్ధికి, సామాజిక సేవా కార్యక్రమాలకు అగ్రగామిగా నిలుస్తోంది,అంబేద్కర్యువజన సంఘం పెద్దల సహకారంతో, యువతలో సామాజిక స్పృహ పెంచే విధంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూప్రతి కుటుంబానికి తోడ్పాటుగా నిలుస్తోంది.ఈక్రమంలో గ్రామానికిచెందిన పగడాల లింగమ్మ అనారోగ్యంతో మరణించడంజరిగింది. వారి కుటుంబానికి దశదినకర్మకు శనివారం అంబేద్కర్ యువజనసంఘంవారు పెద్దలసహకారంతో 50 కిలోల బియ్యంఅందజేశారు,ఇలాంటి సందర్భాల్లో దుఃఖంలో ఉన్న కుటుంబాలకు చేయూతనిస్తూ అంబేద్కర్ యువజనసంఘం ఎల్లప్పుడూ ముందుండి సహాయ సహకారాలు అందించాలని,గ్రామంలో ఏ విధమైన సేవాకార్యక్రమంజరిగినా ఈఅంబేద్కర్ యువజన సంఘం ముందుండి స్ఫూర్తిదాయకంగా వ్యవహరించడం ఒకగొప్ప విషయం. నిజంగా ఈ సంఘం కార్యకలాపాలు అంబేద్కర్ ఆలోచనలతో,సామాజికన్యాయం భావజాలంతో ముందుకు సాగుతున్నాయి.ఈకార్యక్రమంలోఅంబేద్కర్ యువజనసంఘం అధ్యక్షుడు కత్తి శ్రీను, గౌరవాధ్యక్షుడు రేమిడాల లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ కత్తి కోటయ్య,ఎం.ఎస్.పి. జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య,సోమపంగురమణయ్య, కత్తిరాజు,సోమపంగు బుచ్చిరాములు, డాక్టర్ వెంకటేశ్వర్లు,కత్తి గోపి,కత్తి సాయి,కొత్తపల్లి సాయిరాం,కొత్తపల్లి నరసయ్య,సోమపంగు హరికృష్ణ, శివకృష్ణ, కత్తి నాగబాబు, కత్తి నాగయ్య,వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



# ఈఎల్ వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవ వేడుకలు

**ఫౌండేషన్ సేవలు అభినందనీయం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**

గట్టుపల్ ,నీలగిరి వార్తా ప్రతినిధి, సెప్టెంబర్ 4

గట్టుప్పల్ మండల కేంద్రంలో దసరా ఉత్సవ వేడుకలను ఈ ఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఘనంగా జరుపుకున్నారు.ఈ ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, భువనగిరి పార్లమెంటు పార్టీ ఇంచార్జి క్యామ మల్లేశా, స్థానిక జెడ్పిటిసి కర్నాటీ వెంకటేశం హాజరై మాట్లాడారు. ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ సమాజసేవే లక్ష్యంగా ముందుకెళు తున్న ఫౌండేషన్ అధినేత డాక్టర్ ఈ భాస్కర్ సేవలు మరువలేనివని వారన్నారు. సమాజాభిన్నతి కోసం బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజల బాగుకోసం కృషి చేస్తున్న భాస్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనంతరం ఫౌండేషన్ అధినేత డాక్టర్ ఈ భాస్కర్ మాట్లాడుతూ...విద్య, వైద్యం, ఉద్యోగం ప్రధాన లక్ష్యాలుగా ఈ.ఎల్.వి ఫౌండేషన్ ముందుకు సాగుతుంది. ఎవరికైనా ఆపద వచ్చినా ఫౌండేషన్ అండగా నిలుస్తుంది" అని హామీ ఇచ్చారు.సినీ, జబర్దస్త్ టీం సభ్యులు హాజరై ఉత్సవాలను ఉర్రూతలూగించారు. చైర్మన్ భాస్కర్ చేతుల మీదుగా కళాకారులకు మెమెంటోలు అందజేసి సన్మానించారు.ఈ



దసరా ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, వివిధ మండలాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాలకు విచ్చేసిన వారికి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు.ఫౌండేషన్ కన్వీనర్ ఇరుగ దిండ్ల అశోక్, వివిధ గ్రామాలకు చెందిన మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్ లు ఈఎల్ వి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మేయర్ ను కలిసిన సూపరిండెంట్ ఇంజనీర్ బల్దియా ఎస్ ఈ గా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



బల్దియా ఎస్ ఈ గా నూతనం గా పదవి బాధ్యతలు చేపట్టిన సి హెచ్ సత్యనారాయణ శనివారం నగర మేయర్ గుండు సుధారాణి శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ ఎస్ ఈ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు శిక్షణ తరగతులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



ఎంపీటీసీ, జెడ్ పి టి సి ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. శనివారం జిల్లా పరిషత్తు కార్యాలయంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పి సీఈఓ రామిరెడ్డి తో కలసి ఎంపీటీసీ, జెడ్పి టి సి ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం జరగకుండా కార్యదీక్షతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. ప్రతి విషయంలో అత్యంత జాగ్రత్త పాటించాలన్నారు,ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి రిటర్నింగ్ అధికారులు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ప్రతి మండలంలో ప్రతి మండలంలో మూడు లేదా నాలుగు ఎంపీటీసీ లకు ఒక రిటర్నింగ్ అధికారినీ, ప్రతి జడ్పిటిసి కు రిటర్నింగ్ అధికారిని నియమించామని తెలిపారు. రాష్ట్రఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకత్వా లు రిటర్నింగ్ అధికారుల డైరీలో సవివరంగా ఉన్నాయని, వాటిని క్షుణ్ణంగా అవగాహన చేసుకొని దానికనుగుణంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ నియమావళి ప్రకారం ఎన్నికల నోటీసు ఇవ్వాలని, నామినేషన్ల పేపర్ల స్వీకరణ, రిటర్నింగ్ అధికారి కార్యాలయం నోటీసు బోర్డు పై స్వీకరించిన అభ్యర్థుల నేషన్ పత్రాల జాబితా, స్వీయ ప్రకటన ప్రతులను ప్రచురించాలని, నామినేషన్ పత్రాల పరిశీలన, ఏదేని నామినేషన్ పత్రాన్ని తిరస్కరించినచో దానికి గల కారణం తెలపాలని, నామినేషన్ పత్రాల జాబితా ప్రచురించాలని, అభ్యర్థుల ఉపసంహరణ నోటీసు స్వీకరించాలని, పోటీ చేయు జాబితా, గుర్తులు కేటాయింపు పోస్టల్ బ్యాలెట్ పేపర్ పోలింగ్ కేంద్రాలు ఉపయోగించే బ్యాలెట్ పేపర్ ముద్రణ, ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడినప్పటి నుండి ఫలితాలు ప్రకటించేవరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని అన్నారు. ఏరోజుకారోజు పీపుల్ సాఫ్ట్వేర్ లో ఆర్ ఓ లు నివేదికలను ఎలక్షన్ ప్రాసెస్ మాడల్ ను ఉంచాలన్నారు.ఈ శిక్షణ కార్యక్రమం లో జిల్లా, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు,, మాస్టర్ ట్రైన్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసిపి అంకిత్ కుమార్, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, శాంతిభద్రతలు (లా అండ్ ఆర్డర్), సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, చెక్‌పోస్టుల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల ఏర్పాటు, రూట్ మ్యాప్ల తయారీ, రాజకీయ పార్టీల ప్రచారానికి అనుమతుల మంజూరు వంటి కీలక అంశాలపై అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో రెండు విడతలలో స్థానిక సంస్థలను, రెండు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని, మొదటి విడతలో 5 మండలాలు, రెండవ విడతలో 6 మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల జరుగుతాయని అన్నారు.ఎన్నికల శాంతియుత నిర్వహణకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తన నియమావళి)ను కఠినంగా అమలు చేయాలని, జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని, సమస్యాత్మక సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి లైవ్ వెబ్ కాస్టింగ్, ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అలాగే, ఆర్ ఓ లు ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీస సౌకర్యాలు టాయిలెట్స్, ఫర్నిచర్, ర్యాంప్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రహరీ గోడలు లేని పోలింగ్ కేంద్రాలకు బారికేడింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. అధికారులు సమన్వయంతో రూట్ మ్యాప్లు రూపొందించాలని, రాజకీయ పార్టీల ప్రచారాలకు అవసరమైన అనుమతుల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామని, ఎన్నికల సిబ్బందితో పాటు అదనంగా సిబ్బందిని నియమించి, ఎన్నికల విధుల నిర్వహణ పట్ల శిక్షణ కల్పించాలని అన్నారు. ఎన్నికల సమయంలో డబ్బు పంపిణీ, మద్యం పంపిణీ, బెదిరింపులు, అక్రమ ప్రచారాలు వంటి ఉల్లంఘనలపై నిరంతరం నిఘా పెట్టి, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయించాలని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల స్క్రూటినీ , ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియ పై సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధులపై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత పొరపాట్లు జరగకుండా బ్యాలెట్ పేపర్ల ముద్రణ జరగాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అన్నారు. రిసెప్షన్,డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.





ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం యేదైనా సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఓటరుకూ భద్రతతో కూడిన వాతావరణంలో ఓటు వేసే అవకాశం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ రామి రెడ్డి, డిపిఓ కల్పన, ఆర్డీఓ లు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జిల్లా నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఎంపిడిఓ లు, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండ ఎంపీడీఓ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ

**ముదిగొండ నీలగిరి వార్త అక్టోబర్ 4.**

ముదిగొండ: ముదిగొండ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాన్ని ఖమ్మం జిల్లా లోకల్ బాడీ అదనపు కలెక్టర్ శ్రీజ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఎన్నికల ఏర్పాట్లపై అధికారులు నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. నామినేషన్‌ల కోసం వచ్చే అభ్యర్థులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆమె అధికారులను ఆదేశించారు. అలాగే ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని సిబ్బందితో మాట్లాడి అవసరమైన మార్గదర్శకాలను అందజేశారు. అధికారులందరూ సమయానికి విధుల్లో ఉండి, ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆమె సూచించారు.



# ఎంబిబిఎస్ సీటు సాధించిన అరుముల్లా గణేష్‌ను సన్మానించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వైద్య విద్యకు అవసరమైన పరికరాలను అందజేస్తూ తన వంతు సహాయక సహకారాలను అందిస్తానని ఎమ్మెల్యే నాగరాజు హామీ ఇచ్చారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని ఎనుమాముల గ్రామానికి చెందిన అరుముల్లా గణేష్ చిన్ననాటి నుంచే తల్లిదండ్రులను కోల్పోయి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుంటూ కష్టాలను తట్టుకుని ఎలాంటి శిక్షణ లేకుండానే ఎంబిబిఎస్ సీటు సాధించడం గర్వకారణమని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రశంసించారు. ఈ సందర్భంగా గణేష్ ఎమ్మెల్యే హన్మకొండ సుబేదారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవగా, ఎమ్మెల్యే నాగరాజు ఆయనను శాలువా కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు. అలాగే వైద్య విద్యకు అవసరమైన పరికరాలను అందజేస్తూ ప్రస్తుతం మరియు భవిష్యత్తులో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

అంతేకాక దాతలు ముందుకు వచ్చి గణేష్ విద్య కొనసాగించేందుకు సహకరించాలని కోరుతూ ఎమ్మెల్యే నాగరాజు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా స్థానిక డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సౌరం చిన్నయ్య, కాంగ్రెస్ నాయకులు దామెర ఆనందం, సౌరం ప్రభాకర్, మాణిక్యం, అభికేషం, సౌరం అభిలాష్, దాసు, తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్-1 లో అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్‌గా ఉద్యోగం పొందిన

## రాహుల్ ను అభినందించిన ఎమ్మెల్యే నాగరాజు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పేద కుటుంబం నుంచి కష్టాలు ఎదుర్కొంటూ, పట్టుదలతో చదువుకొని అంచలంచలుగా ఇంతటి ఉన్నతమైన ఉద్యోగాన్ని సాధించడం గర్వకారణం మనీ అన్నారు.

రాహుల్ కు శాలువా కప్పి సత్కరించి, మరింత ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని ఎమ్మెల్యే నాగరాజు ఆన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ పరిధిలోని మామునూరు గ్రామానికి చెందిన గాలి విజయలక్ష్మి %-% రవికుమార్ దంపతుల కుమారుడు గాలి రాహుల్ గ్రూప్-1 లో అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్‌గా ఉద్యోగం పొందిన సందర్భంగా నేడు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ పేద కుటుంబం నుంచి కష్టాలు ఎదుర్కొంటూ, పట్టుదలతో చదువుకొని అంచలంచలుగా ఇంతటి ఉన్నతమైన ఉద్యోగాన్ని సాధించడం గర్వకారణం. ఈ విజయంతో తల్లిదండ్రులకు మాత్రమే కాకుండా, మామునూరు గ్రామానికి, వరంగల్ జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికే పేరు ప్రఖ్యాతలు తెచ్చారు అని అభినందించారు.ఎమ్మెల్యే నాగరాజు గాలి రాహుల్‌కు స్వీట్ తినిపించి శాలువా కప్పి సత్కరించి, మరింత ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని ఆకాంక్షలు తెలిపారు. అలాగే ఉన్నత స్థాయికి చేరే విధంగా కష్టపడి కుమారుడిని చదివించిన తల్లిదండ్రులు ఇద్దరినీ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా 43వ డివిజన్ కార్పొరేటర్ ఈదురు అరుణ - విక్టర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబ వ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత మనపై వుంది క్రైమ్ ఏసీపీ సదయ్య

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కుటుంబ వ్యవస్థను పరిరక్షించాల్సిన బాధ్యత మహిళా పోలీసులపై అధికారులపై వుందని క్రైం ఏసీపీ మహిళా పోలీస్ స్టేషన్ 1 ఇన్స్ స్పెక్టర్ కు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా క్రైం ఏసీపీ శనివారం రంగం పేట లోని వరంగల్ మహిళా పోలీస్ స్టేషన్ 1 సందర్శించారు. తనిఖీల్లో భాగం స్టేషన్ సంబంధించిన రికార్డులను పరిశీలించడం తో పాటు కేసులకు సంబంధించిన సిడి ఫైల్స్ లను పరిశీలించడంతో పెండింగ్ కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో కేసులు, నిందితుల అరెస్ట్ సంబంధించిన వివరాలను స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ సూర్యప్రసాద్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం శాఖపరమైన సమస్యలపై స్టేషన్ సిబ్బంది ని అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ భార్య భర్తల మధ్య జరిగే గోడవలపై స్టేషన్ కు వచ్చే బాధితులకు సరైన కౌన్సిలింగ్ నిర్వహించి భార్య భర్త మధ్య సఖ్యతను కుదర్చడమే మన లక్ష్యం పనిచేయాలని, అలాగే మహిళా బాధితులకు సరైన రీతిలో న్యాయం కూడా అందించాలని ఏసీపీ తెలియజేసారు.




# జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో భాగంగా బిజెపి అభ్యర్థి విజయానికి అనుకూలంగా ప్రచారంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు

## వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఎర్రగడ్డ ప్రాంతంలో పర్యటించి ఇంటింటి ప్రజలను కలుసుకున్నారు, ప్రతి ఓటర్లతో మాట్లాడి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను వివరించిన మాజీ రాజ్యసభ సభ్యులు శ్రీ గరికపాటి మోహన్ రావు , మాజీ శాసనసభ్యులు శ్రీ ఆరూరి రమేష్ గారు, జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే శ్రీ దీపక్ రెడ్డి గ స్థానిక నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ కుటుంబ పార్టీలకు, దొరల రాజకీయాలకు ఇది ముగింపు సమయం. సామాన్య ప్రజల సంక్షేమం కోసం పనిచేసే పార్టీ ఒక్కటే భారతీయ జనతా పార్టీ. కాంగ్రెస్, బిఆర్ఎస్ వంటి పార్టీలు కొద్దిమంది కుటుంబాలకు చెందినవైనా, బిజెపి మాత్రం 140 కోట్ల భారతీయుల పార్టీ, కాబట్టి ప్రతి ఓటరును అభ్యర్థిస్తున్నాను మన దేశ అభివృద్ధికి, మన కుటుంబ భవిష్యత్తుకి బిజెపి అభ్యర్థికి ఓటు వేయండి అని పిలుపునిచ్చారు.



# నేడు సిపిఐ సన్నాహక సమావేశం

## హాజరుకానున్న జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 4:**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత సంవత్సర ముగింపు ఉత్సవాల నిర్వహణకు సంబంధించి సన్నాహక సమావేశం ఆదివారం ఎస్ఆర్ గార్డెన్స్లో జరగనుందని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ 26న ఖమ్మంలో లక్షలాది మందితో చారిత్రక సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సన్నాహక సమావేశంలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజాతో పాటు దక్షిణాది రాష్ట్రాల సిపిఐ కార్యదర్శులు, జాతీయ నాయకులు డా. కె నారాయణ, బినోయ్ విశ్వం, కూనంనేని సాంబశివరావు, పల్లా వెంకటరెడ్డి, అజీజీపాషా, చాడ వెంకటరెడ్డి, కె. రామకృష్ణ తదితరులు పాల్గొంటారని సురేష్ తెలిపారు. ఈ సన్నాహక సమావేశంలో శత సంవత్సర ముగింపు ఉత్సవాల ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

**నేడు ఖమ్మంలో సిపిఐ రాష్ట్ర సమితి సమావేశం**

సిపిఐ రాష్ట్ర సమితి సమావేశం ఆదివారం ఖమ్మంలో జరగనుంది. స్థానిక ఎన్నికలు సమకాలిన రాజకీయాలు తదితర అంశాలపై రాష్ట్ర సమితిలో చర్చించనున్నట్లు స మాచారం. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ నాయకులు ఈ సమావేశానికి హాజరుకానున్నారు.




# 19న జరిగే నరకాసుర వద ఏర్పాట్ల పై నగర మేయర్, అధికారులకు వినతిపత్రం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఈనెల 19వ తారీఖున దీపావళి పండుగ సందర్భంగా జరుగు నరకాసుర వద ఉత్సవాలకు మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేయిస్తామని వరంగల్ మహానగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి కమిషనర్ చాహత్ బాజ్పాయ్ తెలిపినారు శనివారం రోజున నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి ఆధ్వర్యంలో మేయర్ గుండు సుధారాణి కమిషనర్ చాహత్ బాజ్పాయ్ గార్లకు బొకే ఇచ్చి వినతిపత్రం ఇవ్వనైనది భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాలన్న సత్సంకల్పంతో గత 23 సంవత్సరాల నుండి వరంగల్ కూడా ప్రాంగణంలో 58 అడుగుల భారీ నరకాసుర విగ్రహాన్ని దహనం చేసే కార్యక్రమాన్నీ ఎన్నో వ్యయ ప్రయాసలు కోర్చి నిర్వహిస్తున్నామని అట్టి ఉత్సవాలకు విచ్చేయు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆనందపరచుటకు పెద్ద ఎత్తున విద్యుత్ దీపాలంకరణ ఆధునిక సౌండ్ సిస్టం ఏర్పాటుతో పాటు ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధ్యక్షులు మరుపల్ల రవి గారు విన్నవించగా మేయర్ గుండు సుధారాణి కమిషనర్ చాహత్ వాజ్పాయ్ గార్లు మాట్లాడుతూ నరకాసురవద ఉత్సవములు అత్యంత వైభవంగా జరపడానికి తాము చొరవ చూపుతా మన్నారు శనివారం రోజున వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదకి కూడా వినతిపత్రం ఇవ్వనైనది వినతి పత్రం ఇచ్చిన వారిలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం మసూద్ నరకాసుర వద ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవి, కోశాధికారి మరుపల్ల గౌతమ్, ఉపాధ్యక్షులు ఆవునూరి రామ్మూర్తి,దూడే బాల, కొమురెల్లి సహాయ కార్యదర్శులు వనం కుమార్ అవునూరి రామన్న, శెట్టి మోహన్, ఉప కోశాధికారి కోరె సాంబమూర్తి, కార్యనిర్వహక కార్యదర్శి తవటం నరసింహ, ఆర్గనైజర్లు మాటేటిశ్యామ్, కుండె రాజు, ఆవు నూరి ఐలేశం, కొమ్ము రాజు, కాటం సతీష్ లు ఉన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## గ్రూప్-2లో విజయం సాధించిన అజయ్ కుమార్‌ను సన్మానించిన సీఐ మురళి

**ముదిగొండ, నీలగిరి వార్త అక్టోబర్ 4:**

నేలకొండపల్లి మండల పరిధిలోని కోరట్లగూడెం గ్రామానికి చెందిన బచ్చలకూరి అజయ్ కుమార్ (తండ్రి చిన్న మైసయ్య) గ్రూప్-2 ఉద్యోగాన్ని సాధించిన సందర్భంగా ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో సిఐ మురళి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ మురళి మాట్లాడుతూ అజయ్ కృషి, పట్టుదల ఫలితంగా గొప్ప విజయాన్ని సాధించాడని అభినందించారు. యువత తమ లక్ష్యాలను నెరవేర్చేందుకు అజయ్ లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సన్మాన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్నేహితులు, స్థానిక యువకులు పాల్గొన్నారు. అజయ్ తన విజయానికి కుటుంబం, ఉపాధ్యాయులు, స్నేహితుల ప్రోత్సాహం కారణమని తెలిపాడు.



## దేశానికి ఆయిల్ పామ్ హబ్ గా తెలంగాణ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రాష్ట్రము లో ఉమ్మడి పది జిల్లాల్లో 11 లక్షల ఎకరాలు ఆయిల్ పామ్ సాగు కు అనుకూలం టార్గెట్ రీచ్ కు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక మంత్రి తుమ్మల, స్టేట్ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి దమ్మపేట మండల పరిధిలోని లింగాలపల్లి గ్రామ సమీపంలో తెలంగాణ ఆయిల్ ఫామ్ ఫార్మర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం కోటయ్య ఆయిల్ ఫామ్ గార్డెన్ లో ఆయిల్ పామ్ రైతు అవగాహనా మేళా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫేడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి హాజరయ్యారు. సభ ప్రారంభం లో జంగా రాఘవ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి పది జిల్లాలలో 11 లక్షల ఎకరాలు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా ఉన్నాయి రాష్ట్ర ప్రభుత్వం ఇందుకోసము ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసిందని పేర్కొన్నారు. ఈ సభ లో ఆలపాటి ని తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫార్మ్ రైతు ప్రెసిడెంట్ గా ప్రకటించారు రాష్ట్రంలో ఇప్పటివరకు సుమారు రెండు లక్షల 70 వేల ఎకరాలు ఆయిల్ పామ్ సాగులో ఇప్పటికే ఉందని రానున్న కాలంలో 11 లక్షల ఎకరాలు సాగు టార్గెట్ కు చేరుకునేందుకు ఈ మీటింగ్ రైతులకు ఉపయోగమని తెలిపారు. దేశవ్యాప్తంగా ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం తక్కువగా ఉన్నందు న తెలంగాణ కు ఆయిల్ పామ్ రైతులకు సువర్ణ అవకాశం మన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో వ్యవసాయ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు చొరవతో ఆయిల్ పాం సాగు శరవేగంగా ముందుకు వెళు _ందన్నారు. సిద్ధిపేట జిల్లా నర్మెట్టలో ఆధునిక టెక్నాలజితో ఆయిల్ పాం ప్రాసెసింగ్ మిల్ ఎర్పాటు చేయడం జరుగుతుందని తెలంగాణ అయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజాపాలనలో గౌరవనీయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో ముఖ్యమంత్రితో చర్చించి నర్మెట్టలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఆయిల్ పామ్ కర్మాగారం స్థాపనకు అన్ని రకాల అనుమతులు ఇచ్చారు.

ఈ ఫ్యాక్టరీని అతి త్వరలో ముఖ్యమంత్రి చేతుల మీదగా ప్రారంభిస్తామని రైతులు ఈ విషయం మీ మీ ప్రాంత రైతు లకు ఈ విషయం పై చెప్పాలని రైతులకు పిలుపు నిచ్చారు. అయిల్ పామ్ సాగు లో తెలంగాణ రాష్ట్ర విజయానికి పూర్తి క్రెడిట్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కే చెందుతుందని జంగా రాఘవరెడ్డి తెలియపరిచారు లక్ష్యాలు భవిష్యత్ ప్రణాళికలు తెలంగాణలో 11 లక్షల ఎకరాలు పూర్తిచేసే దిశగా తుమ్మల ముఖ్యమంత్రిని



ఒప్పించి ముందుకు తీసుకెళ్తున్నారు. దీనితో పాటు రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలు, నర్సరీలు, కర్మాగారాలు, డ్రిప్ పద్ధతి అంతర పంటలు అందించేందుకు చర్యలు జరుగుతున్నాయి ఆయిల్ ఫామ్ రైతులకు అందుబాటులో ఉండేలా 11 జిల్లాలలో కొత్త ఫ్యాక్టరీలు నిర్మిస్తాము. అప్ టైప్ మొక్కలు వస్తే వాటి స్థానం లో వెంటనే గుర్తించి నాణ్యమైన మొక్కలు అందేలా చర్యలు తీసుకుంటామని అందుకు ఇప్పటికే నర్సరీ స్థాయిలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రైతులకు కనీస హామీధర రైతులకు భరోసా కల్పించేందుకు, రాష్ట్ర సంఘం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి, ప్రతి మెట్రిక్ టన్నుకు %ఖీఖీదీ% రూ. 25,000/- నుండి రూ. 30,000/- వరకు కనీస హామీ ధర అమలు చేయించేందుకు కృషి చేస్తోందన్నరు. ఈ మీటింగ్ ఉద్దేశం రైతులకు ఉత్తమ సేవలు అందించడానికి ఆయిల్ పామ్ సాగు అవకాశాలు పద్ధతులు అనుభవాలనుపంచుకునేందుకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల రైతులు%-%ప్రైవేట్ కర్మాగార ప్రాంత రైతులు కూడా పాల్గొని తమ అనుభవాలను పంచుకుంటూ, సంఘటితంగా కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి, పాత దిగుమతి ప్రకారమే ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కాబట్టి రైతు సోదరులారా మీరంతా ఆయిల్ ఫామ్ వేసి ఎకరానికి లక్ష రూపాయలు నెలకు ఆదాయం సంపాదించేలా ముందుకు సాగాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట సత్తుపల్లి కొత్తగూడెం. శాసనసభ్యులు జారే ఆదినారాయణ ,మట్టా రాగమయి ,కునంనేనిసాంబశివరావు ,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రితన్య వాలంటరీ బ్లడ్ సెంటర్‌ను ప్రాంభించిన డీఎంఅండ్‌హెచ్‌ఓ

### రక్తదాన ప్రాముఖ్యతపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, అక్టోబర్ 4:**




నగరంలోని వైరా రోడ్డులో రితన్య ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రితన్య వాలంటరీ బ్లడ్ సెంటర్‌ను జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి బి.కళావతి బాయ్ శనివారం ప్రారంభించారు. బ్లడ్ సెంటర్‌లో మిషనరీలు, ఇతర పరికరాలను పరిశీలించిన ఆమె నిర్వాహకులతో మాట్లాడారు. గతంలో ప్రమాదాల బారిన పడిన వారికి రక్తం అత్యవసరమైనదని, ఇప్పుడు వారితో పాటు తలసేమియా చిన్నారులకు రక్తం నిరంతరం అందించాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. రక్తదానం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని, రాక్తదాన ప్రాముఖ్యతపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. వలీవ్ క్రిఫ్టో సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ జి.భారవి, జి.సుజాత, ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రెహాన బేగం, డాక్టర్ కోటేశ్వరరావు, ప్రముఖవైద్యులు గొంగూర వెంకటేశ్వరరావులు పలు విభాగాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నారాయణమూర్తి, డాక్టర్ లక్ష్మీదీప, సంకల్ప సంస్థ సంయుక్త కార్యదర్శి కస్తూరి, ఉపాధ్యక్షురాలు పి.పావని, కోశాదికారి పి.రవిచందర్, పి.ఉదయ్‌భాస్కర్, అనిత, గోవర్ధన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### ఎన్నికల పట్ల అవగాహన కలిగించేలా శిక్షణ కార్యక్రమాలు

### నామినేషన్ల స్వీకరణకు మండలాల్లో పకడ్బందీ ఏర్పాట్లు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, అక్టోబర్ 4:**

నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించే విధంగా సన్నద్ధం కావాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి శనివారం సాయంత్రం స్థానిక సంస్థల ఎన్నికల కోసం నామినేషన్ స్వీకరణ, పోస్టల్ బ్యాలెట్, టీమ్ ల ఏర్పాటు, తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీలు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నామినేషన్ స్వీకరణకు మండల కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో అవసరమైన మేర కౌంటర్ లు ఏర్పాటు చేసి సంబంధిత ఎంపిటిసి స్థానాలకు నామినేషన్లు స్వీకరించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు ఎన్నికల నిర్వహణలో సంపూర్ణ మద్దతు ఎంపీడీఓలకు అందించాలని, ప్రతి మండలంలో ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన మేర అధికారులు నియామకం పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండేలా పటిష్ట శిక్షణ అందించాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తర్వాత పోటీ అభ్యర్థుల ప్రకటన, వారికి గుర్తుల కేటాయింపు తదితర అంశాలపై పూర్తి శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ అధికారులకు శిక్షణ అందించాల్సి ఉంటుందని, మండలాల్లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన సంపూర్ణ సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. అక్టోబర్ 6 న మొదటి దశ ర్యాండమైజేషన్ తర్వాత డ్యూటి అలాట్ చేయనున్నట్లు అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు అందరికీ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు




కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సర్వీస్ ఓటర్లకు, పీడి యాక్ట్ క్రింద అరెస్టైన వారికి, ఎన్నికల విధులు నిర్వహించే వారికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేయడం జరుగుతుందని, ఓటర్ జాబితా పరిధిలో పోస్టల్ బ్యాలెట్ జారీ చేయాల్సిన వారి పేర్లు రౌండప్ చేసుకోవాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలు, ఓటర్ జాబితా వివరాలు సంబంధిత పోటీ చేసే అభ్యర్థులకు సమాచారం అందించాలని అన్నారు. నామినేషన్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఎటువంటి ర్యాలీ, ప్రచారాలు అనుమతి లేవని, అభ్యర్థితో పాటు ముగ్గురికి మాత్రమే అనుమతించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల ప్రచార నిమిత్తం ర్యాలీ, సమావేశాల నిర్వహణకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, సౌండ్ సెట్, వాహనానికి ప్రత్యేకంగా అనుమతి తీసుకోవాలని, ఎక్కడ కూడా పోటీదారులకు ఒకే రూట్ లో సమావేశాలు, ర్యాలీలో నిర్వహణకు అనుమతి జారీ చేయవద్దని అన్నారు. ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేసేందుకు అక్రమంగా నగదు, మద్యం తరలిస్తే పట్టుకుని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, అదనపు డిఆర్డిఓ జయశ్రీ, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## ఉత్పత్తి పెంపుతో పాటు భద్రతకు ప్రాధాన్యత - జిఎం ఎన్. రాధాకృష్ణ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని కెకె2 ఉపరితల గనిలో బొగ్గు ఉత్పత్తి తోపాటుగా అక్కడ నిర్వహణ విభాగాలలో ప్రతిభ చాటుకున్న ఉద్యోగులకు ఏరియా జిఎం ఎన్. రాధాకృష్ణ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏరియా జీ.ఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతు ఉద్యోగులు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయడం శుభసూచకం అని అన్నారు. ఉత్పత్తి పెంపుతో పాటు భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎం. మల్లయ్య, కె.రామరాజు, వెంకట వంశీధర్, రమేష్, ఏ.ఐ.టి.యు.సి పిట్ సెక్రటరీ ఎం.కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## చేతి వృత్తులకు చేయూత అందిస్తున్న సింగరేణి

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని సింగరేణి సి.ఈ.ఆర్ క్లబ్ లో వావిలాల ఖాదీ మేళాను ఎస్.ఓ.టు జిఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ ప్రసాద్, శ్యాంసుందర్ లు మాట్లాడుతు దీపావళి పండుగను పురస్కరించుకొని ఏరియాలో ఖాదీ మేళా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్మికులకు ప్రజలకు వారం రోజుల పాటు ఖాదీ మేళా అందుబాటులో ఉంటుందని అన్నారు. తక్కువ ధరకు కుట్టు వస్త్రాలు లభిస్తున్నట్లు తెలిపారు. ఖాదీ మరియు గ్రామోద్యోగ వస్తువులు అందుబాటులో ఉన్నాయి అని కొనుగోలు చేయడం ద్వారా బట్ట తయారీ చేసిన అలాగే కుట్టు మిషన్ కుటుంబాలకు చేయూతను ఇచ్చినట్లు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి నాయకులు బానయ్య, ఆర్.చంద్రమౌళి, నిర్వాహకులు కె.సంపత్, కే సురేందర్ రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ పట్టణంలో యాదవ సంఘం సమావేశం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణములో యాదవ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ యాదవ కుల ఐక్యతను మరింత బలపరచుకునే దిశగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ నెల 5వ తేదీ ఆదివారం రోజున వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి రోడ్‌లో ఉన్న యాదవ సంఘం కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ సమావేశానికి యాదవ కులానికి చెందిన ప్రతి ఒక్కరు పెద్ద సంఖ్యలో హాజరై సంఘ బలోపేతానికి తోడ్పడాలని సభ్యులు పిలుపునిచ్చారు. అలాగే రాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలు, సంఘ అభివృద్ధికి అవసరమైన నిర్ణయాలు, సభ్యత్వ నమోదు విధానం వంటి అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. సంఘం కార్యకలాపాలను ప్రతి గ్రామానికి విస్తరించే దిశగా సభ్యులందరూ చురుకుగా పాల్గొనాలని నాయకులు కోరారు. సమాజ అభ్యున్నతే తమ ప్రధాన లక్ష్యం అని కుల ఐక్యతతోనే సంఘం మరింత బలపడుతుందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో సభ్యులు బండ మల్లేశం యెస తిరుపతి, వాసం మల్లేశం, నక్క కొమురయ్య, అంజయ్య బత్తుల మహేందర్ నల్లవేణి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు



## కత్తి పోట్లు కాదు, గ్లాస్ ముక్క పోట్లు సమగ్ర విచారణ లో తెలిసిన విషయాలు

### - ఈ గొడవలకు పాత కక్షలే కారణం

### - కామారెడ్డి ఏఎస్పి చైతన్య రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో విజయదశమి రోజు కత్తిపోట్లు జరిగాయని సోషల్ మీడియాలో ప్రచారం జరిగిందని అది కత్తిపోట్లు కాదని గ్లాస్ పోట్లు అని అవి పాత కక్షల కారణంగానే దాడులు జరిగాయని కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి తెలిపారు. శనివారం కామారెడ్డి పట్టణంలో డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ విజయదశమి రోజు అర్ధరాత్రి కలకలం రేపిన దాడుల ఘటనపై పోలీసులు విచారణ ముమ్మరం చేశారనీ, ఘటనకు కారకులైన ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించడం జరిగిందన్నారు. విజయదశమి రోజు అర్ధరాత్రి తమకు '100 కు కాల్ వచ్చిందని, వెంటనే తమ సిబ్బంది ఆ ప్రాంతానికి వెళ్లగా.. అక్కడ రెండు గ్రూప్లు కొట్టుకుంటున్నాయని తెలిపారు. వెంటనే ఆ గ్రూపులను అక్కడనుండి చెదరగొట్టడం జరిగిందని, ఈ ఘటనలో పలువురిని అదుపులోకి తీసుకుని విచారించగా గాజుముక్కతో దాడి జరిగినట్లు తేలిందన్నారు. కేతన్, ప్రఫుల్ అనే ఇద్దరు యువకులపై సిద్దార్థ్ అనే వ్యక్తి పాత కక్షల నేపథ్యంలో గాజు ముక్కతో దాడి చేశాడన్నారు. ఈ దాడిలో నలుగురికి గాయాలయ్యాయని, సిద్దార్థ్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా వదిలిపెట్టేది లేదని ముఖ్యంగా యువతకు ఏఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ సీఐ నరహరి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అభివృద్ధి పేరిట రాజన్న ఆలయాన్ని మూసివేస్తే ఊరుకునేది లేదు

హిందూ మనోభావాలను దెబ్బతీసేందుకు ఇది పెద్ద కుట్ర

ఆలయాన్ని మూసివేస్తే వేలాదిమంది హిందువులతో ఆందోళనలు

పునర్నిర్మాణంలో దర్గాను తరలించండి.. హిందువులకు విముక్తిని కల్పించండి

ముస్లిం మసీదులలో ఎక్కడైనా హిందువుల యొక్క సమాధులు ఉన్నాయా..!

మరి రాజన్న ఆలయంలో దర్గా ఎందుకు..?

వేములవాడ ప్రెస్ మీట్ లో జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఫైర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం పునర్నిర్మాణంలో భాగంగా రాజన్న ఆలయాన్ని మూసివేస్తే ఊరుకునేది లేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డిబోయిన గోపి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ బిజెపి పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పేరిట ఆలయాన్ని మూసివేసే పెద్ద కుట్ర జరుగుతుందని ఇది హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని ఆయన దుయ్య బట్టారు. సుమారు వందల కోట్లతో కాశి, ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయాల పునర్నిర్మానంలో అభివృద్ధి పనులు చేసినప్పుడు భక్తులకు దర్శనాలు నిలిపి వేయలేదని, మరి రాజన్న ఆలయంలో దర్శనాలు ఎందుకు బందు చేస్తున్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు. అంతేకాకుండా ఎక్కడైనా ముస్లిం మసీదులలో హిందువుల యొక్క సమాధులు ఉన్నాయా మరి రాజన్న ఆలయంలో దర్గా ఎందుకని ఆరోపించారు. వెంటనే పునర్నిర్మాణంలో భాగంగా దర్గాను ప్రత్యేక చోటుకు తరలించాలని లేకుంటే బిజెపి పార్టీ పక్షాన కోరుకునేది లేదని వ్యాఖ్యానించారు. బిజెపి పార్టీ ఎప్పుడూ కూడా ఆలయాల అభివృద్ధికి వ్యతిరేకం కాదని, ప్రభుత్వం హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించకుండా అభివృద్ధి పనులు చేసుకుంటూ పోవాలని సూచించారు. లేకుంటే రానున్న రోజుల్లో వేలాదిమంది హిందూ సోదరులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గోపి మరోసారి హెచ్చరించారు ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి





పొన్నాల తిరుపతి రెడ్డి మరియు సిరికొండ శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బురుగుపల్లి పరమేష్ వేములవాడ రూరల్ బిజెపి పార్టీ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపల్లి కుర్దు డైవర్షన్ రోడ్ కం బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి (లింగంపేట్)**

గత నెలలో తీవ్రమైన వర్షాలు వరదల వల్ల డామేజ్ అయిన లింగంపల్లి కుర్దు బ్రిడ్జి పునర్నిర్మాణ డైవర్షన్ రోడ్డు కం బ్రిడ్జ్ పనులకు స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ కోటి రూపాయల నిధులు మంజూరు చేసిన విషయం విదితమే. ఈరోజు శనివారం నాడు నియోజకవర్గ పర్యటనలో భాగంగా లింగంపల్లి కుర్దు డైవర్షన్ రోడ్డు కం బ్రిడ్జి పనులను స్థానిక లింగంపేట మండల నాయకులు, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారుల తో కలిసి ఎమ్మెల్యే గారు పరిశీలించారు. ఈ డైవర్షన్ రోడ్ కం బ్రిడ్జ్ పనులలో జరుగుతున్న జాప్యం పై ఆర్ అండ్ బి శాఖ ఇంజనీర్లు, కాంట్రాక్టర్ పై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పనులను సత్వరమే పూర్తిచేసి ఆర్ అండ్ బి అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.



## జిల్లా వైద్యాధికారి డా.ఎస్. రజిత ఆధ్వర్యంలో కోదురుపాక పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ

- నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు

సిబ్బందికి డీఎంహెచ్ఓ హెచ్చరిక

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

?జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. రజిత బోయినపల్లి మండలంలోని కోదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె కేంద్రంలోని వివిధ రికార్డులు, నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ?ముందుగా హాజరు రిజిస్టర్‌ను పరిశీలించిన డా. రజిత, వైద్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని కచ్చితంగా ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా సమయపాలన పాటించకపోయినా సీసీఏ రూల్స్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ?అనంతరం కేంద్ర ఆరోగ్య పథకాలకు సంబంధించిన రికార్డులను, రక్త పరీక్షల ల్యాబ్‌ను పరిశీలించారు సేకరించిన రక్త నమూనాలను సకాలంలో జిల్లా కేంద్రంలోని తెలంగాణ హబ్ (టుబ్) ల్యాబ్‌కు పంపించ వలసిందిగా సూచించారు. అలాగే 0–5 సంవత్సరాల పిల్లలకు అందించే వ్యాధి నిరోధక టీకాల (వ్యాక్సిన్) నిల్వలను మందుల నిల్వలను తనిఖీ చేశారు.

?ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రేణు ప్రియాంకకు పలు సూచనలు చేశారు వ్యాధిగ్రస్తులకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని ప్రభుత్వం నిర్దేశించిన ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని దిశానిర్దేశం చేశారు. కేంద్రం శు భ్రతను రికార్డుల నిర్వహణను మెరుగు పరుచుకోవాలని సలహా ఇచ్చారు



## బిఆర్ఎస్ పార్టీ అంటే ప్రాణమని చెప్పేవాడు

గుండెపోటుతో అకాల మరణం చెందడం చాలా బాధాకరం

శ్రీనివాస్ మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరనిలోటు

మృతదేహానికి నివాళులర్పించి బాధిత కుటుంబానికి మనోధైర్యం నింపిన చల్మెడ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి వార్డుకు చెందిన మాజీ గ్రామ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త వేములవాడ కమ్మరి శ్రీనివాస్(47) శు క్రవారం రోజున గుండెపోటుతో మృతిచెందగా వారి పార్థివ దేహానికి శనివారం నివాళులర్పించి వారి కుటుంబానికి మనోధైర్యం నింపిన బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావుజిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు నాయకులు నీలం శేఖర్ వాసాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్, జోగిని శంకర్ తదితరులు ప్రజలు పాల్గొన్నారు



## డబల్ బెడ్ రూమ్ కాలనీ వాసులకు త్రాగునీటి కొరత వల్ల రోడ్డుపై ధర్నా నిర్వహణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని రెండో వార్డ్ రామేశ్వరపల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీ వాసులకు గత నెల రోజులుగా త్రాగు నీరు రావడం లేదని డబల్ బెడ్ రూమ్ వాసులు సిరిసిల్ల బైపాస్ వద్ద ధర్నా నిర్వహించారు.మున్సిపల్ డిఈ , ఎఈ రావాలని డబల్ బెడ్రూం కాలనీవాసులు పెద్ద ఎత్తున మహిళలు ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న దేవునిపల్లి ఎస్సై రంజిత్ పోలీసులు అక్కడ చేరుకొని డిఈ, ఏఈలను రప్పిస్తానని చెప్పి హామీ ఇవ్వడంతో ధర్నా విరమింపజేశారు. డిఈ హనుమంతరావుకు కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిఈ హనుమంతరావు మాట్లాడుతూ వారం రోజులలో నీటి సమస్యను పరిష్కరిస్తానని , బోరులో మోటర్ పెట్టిపించి నీటి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## వాహనాల ట్యాక్స్ చెల్లించాలి

సోమవారం నుంచి ప్రత్యేక తనిఖీలు చేస్తాం

జిల్లా ఇంచార్జి రవాణా శాఖ అధికారి వంశీదర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న జిల్లాలో సరుకు ప్రయాణికులను చేరవేసే వాహనాలకు సంబంధించిన 4,419 గల వాహనాల యజమానులు పన్ను చెల్లించాలని జిల్లా ఇంచార్జి రవాణా శాఖ అధికారి వంశీదర్ ఒక ప్రకటనలో సూచించారు ఆయా వాహనాలు రోడ్డు టాక్స్ కట్టకుండా వినియోగిస్తున్నారని తెలిపారు. సిరిసిల్ల డివిజన్ కు సంబంధించి 2,787 వాహనాలు, వేములవాడ డివిజన్ కి సంబందించి 1,632 వాహనాలు ఉన్నాయని వెల్లడించారు. అలాగే ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేకుండా జిల్లాలో 11,425 వాహనాలు తిరుగు తున్నాయని తెలిపారు. సిరిసిల్ల రెవెన్యూ దివిజన్ లో 6,647, వేములవాడ డివిజన్ లో 4778 ఉన్నట్టు రికార్డ్ లో ఉందని పేర్కొన్నారు ట్యాక్స్ ఫిట్ నెస్ సర్టిఫికెట్ లేని వాహనాల యజమానులు ట్యాక్స్ చెల్లించి ఫిట్ నెస్ చేయించుకోవాలని సూచించారు ఈ నెల 6 వ తేదీ సోమవారం నుంచి ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కేసులు బుక్ చేసి సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.

## కామారెడ్డి పట్టణంలో విశ్వబ్రాహ్మణ సంఘం కాళికాదేవి శరన్నవరాత్రి లో భాగంగా అన్నదాన కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో శనివారం రోజు అమ్మవారి ఒడిబియ్యము అమ్మవారికి సమర్పించారు. ఉదయం నుండి అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తుల సందడితో ఆలయంలో సందడి నెలకొన్నది. ఈ కార్యక్రమంలో భాగంగా సంఘ సభ్యులు





అమ్మవారి చీరలు మరియు కానుకలు అమ్మవారికి వచ్చిన వస్తువులను వేలం నిర్వహించారు. అనంతరము పెద్ద సంఖ్యలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు అధ్యక్షులు. వై బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి. సురేష్ కుమార్ చారి. కోశాధికారి శంకర్ చారి. ఉపాధ్యక్షులు డి ఆర్ కేశవ చారి. సహాయ కార్యదర్శి భాస్కరాచారి. సహాయ కార్యదర్శి శేషు కుమార్ చారి. పూజారి నరేష్ చారి. తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి హాజరుకానున్న మాజీ మంత్రివర్యులు హరీష్ రావు

**నీలగిరివార్త ఎల్లారెడ్డి**



ఆదివారం రోజున ఎల్లారెడ్డి నియోజకవర్గ గాంధారి మండల బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి విచ్చేయుచున్న మాజీ మంత్రివర్యులు %ఛ% సిద్దిపేట్ శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు సమయం: మధ్యాహ్నం 12:00 గం. లకు గాంధారి సొసైటీ నుండి హరేలే గార్డెన్ వరకు భారీ బైక్ ర్యాలీ తో స్వాగతం స్వాగతం పలకనున్న టిఆర్ఎస్ నేతలు అని తెలియజేసిన మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ సభ స్థలం హరేలే గార్డెన్, గాంధారి మండల కేంద్రం.?? ఎల్లారెడ్డి నియోజకవర్గ అన్ని మండలాల బిఆర్ఎస్ కుటుంబ సభ్యులైన నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు భారీగా తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ తెలియజేశారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న వంగపల్లి అంజయ్య స్వామి

ఐవీఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్యస్వామి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కొండగట్టు దేవస్థానం లో శనివారం రోజున ఐవీఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య దర్శనం చేసూకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు రాష్ట్ర ప్రజలు సిరి సంపదలతో ఆయురు ఆరోగ్యాలతో ఉండాలని కొండగట్టు ఆంజనేయస్వామి ని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో రమేష్ నాగరాజు సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.





## మంత్రి సంధ్యారాణి ని మర్యాదపూర్వకంగా కలిసిన పాండురంగ స్వామి

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో విచ్చేసిన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కి టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా టీడీపీ డివిజన్ నాయకుడు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో సమస్యలను పరిష్కరించాలని రోడ్లు, సీసీ రోడ్లు డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని టీడీపీ డివిజన్ నాయకుడు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి కోరారు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి శానుకూలంగా స్పందిస్తూ సమస్యలు పరిష్కరించేలా చూస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, కనీస వేతనలా సంఘం డైరెక్టర్ తుడుము సుబ్బారావు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, మాజీ ఎంపీపీ కొర్ర దాన్నేరావు మాజీ బ్యాంకు డైరెక్టర్ భాస్కర్ రావు,క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్ మాజీ సర్పంచ్ పొత్తి, టీడీపీ నాయకులు భీమరాజు, గోవింద్ పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ ల సేవలో పథకం కూటమి నాయకులు ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్బంగా ఎన్నికల సమయంలో హామీ ఇవ్వనప్పటికీ ఆటో డ్రైవర్లకు సాయం తొలి ఏడాది 2,90,669 మంది ఆటో డ్రైవర్లకు రూ.436 కోట్ల మేర వారి ఖాతాల్లో జమ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో తమ గిరాకీ గణనీయంగా తగ్గిపోయిందని,కుటుంబ పోషణ కష్టంగా మారిందని ఆటో, క్యాబ్, ట్యాక్సీ డ్రైవర్లు ఆవేదన దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని ఆటో, క్యాబ్, ట్యాక్సీ డ్రైవర్లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త అందించిందని,ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ జి రామమూర్తి మాట్లాడుతూ, 'స్త్రీ శక్తి' పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆదాయం కోల్పోయి ఇబ్బందులు పడుతున్న డ్రైవర్లకు అండగా నిలుస్తూ 'ఆటో డ్రైవర్ల సేవలో' అనే కొత్త పథకానికి కూటమి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ శనివారం ఉదయం 11 గంటలకు విజయవాడలో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారని స్పష్టం చేసారు. దీని ద్వారా అర్హులైన ప్రతి డ్రైవర్‌కు రూ.15,000 ఆర్థిక సాయం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ కానుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,90,669 మంది డ్రైవర్లను ఈ పథకానికి అర్హులుగా గుర్తించిన అధికారులు వీరందరి ఖాతాల్లోకి రూ.15 వేల చొప్పున మొత్తం రూ.436 కోట్లను ప్రభుత్వం జమ చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కె సన్యాసమ్మ, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ జి రామమూర్తి, జనసేన అధ్యక్షులు ఆర్ శ్రవణ్ కూమర్,పిఏసిఎస్ చెర్మన్ ఎస్ బాబూజీ, ప్రధాన కార్యదర్శి కె జాగత్రాయ్, ఉపఅధ్యక్షులు పి కామేశ్వరరావు,అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పి శాస్త్రిబాబు, సర్పంచ్ వి లక్ష్మణ్,వి ధనియా,తెలుగు యువత అధ్యక్షులు ఎం చిన్ని,ఉప కార్యదర్శి బి రామారావు,పంచాయతీ అధ్యక్షులు ముకుంద్ పాడల్,ఎం బీమన్న,ఎం గోపాల్, కె రామ్మూర్తి,పంచాయతీ కార్యదర్శి ఎన్ గోపాల్, పేసా అధ్యక్షులు సిద్దు నాయకులు వి ప్రకాష్,ఎన్ రఘునాద్,సిఎచ్ సుబ్రహ్మణ్యం,ఎస్ త్రినాధ్ వార్డ్ నెంబర్ కె బలరాం, జనసేన నాయకులు మానుహార్, యువతనాయకులు నవీన్,సింహాచలం,ఆటో లబ్ధిదారులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రధాని చేతుల మీదుగా అవార్డు అందుకున్న మధులత

**ముంచింగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతులమీదుగా పాంగి మధులత అవార్డు అందుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ముచింపుడు మండలంలోని మాకవరం గ్రామానికి చెందిన కీర్తిశేషులు పాంగి రామదాసు దులైమా దంపతుల మొదటి కుమార్తె పాంగి మధురత విశాఖపట్నం ఓల్డ్ ఐటిఐలో ఆర్ అండ్ ఏసి ట్రేడ్ లో 1200 మార్కులకు గాను 1194 మార్కులు సాధించి 28వ ర్యాంకులో నిలిచి భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా శుక్రవారం అవార్డు అందుకున్నారు. అల్లూరి జిల్లా ముంచింగి పుట్టు మండలానికి చెందిన విద్యార్థిని ప్రధాని చేతుల మీదుగా అవార్డు అందుకోవడం పై మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ఘనంగా మోది నాయుడు వర్ధంతి వేడుకలు

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొడ్డు మోది నాయుడు 18వ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోనీ అప్పలరాజుపురం వృద్ధాశ్రమంలో ఈ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చీడికాడకు చెందిన మాజీ డిసిసి అధ్యక్షులు మాజీ పీసీసీ ప్రధాన కార్యదర్శి బొడ్డు శ్రీనివాసు, సతీమణి దేవి ఆధ్వర్యం లో ఈ వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బొడ్డు శ్రీనివాసు వృద్ధులకు ఒక పూట భోజనం బియ్యం కాయగూరలు గ్లాసులు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం నిర్వాహకురాలు యాళ్ల వెంకట లక్ష్మి బొడ్డు కుటుంబీకులు పైలా నరసింహనాయుడు గొర్లి పరదేశి పాల్గొన్నారు.



## సిఐటియు అల్లూరి జిల్లా 2 వ హామాసభ జయప్రదం చెయ్యాలి

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్టు మండల సిఐటియు మండల కార్యదర్శి, కె శంకర్ రావు ఒక ప్రకటన విడుదల చేశారు,సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు, అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు జిల్లా కమిటీ 2,వ మహాసభ 6-10-2025 నుండి 07-10-2025 వరకు, అరకు వేలిలో జరుగుతాయనీ, ఈ కార్యక్రమం ఉద్దేశించి జిల్లాలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై, ఈ కాలంలో అనేక పోరాటాలు నిర్వహించి కార్మికులు పనిచేసే చోట్ల సౌకర్యాలు కల్పన ఉద్యోగ భద్రత కనీస వేతనం కార్మిక హక్కులు పరిరక్షణకై, సిఐటియు నిరంతరం కృషి చేస్తుంది, గడిచిన మూడేళ్ల కాలంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు నిర్వహించిన పోరాటాలు ఉద్యమాలు సమీక్షించి భవిష్యత్ కర్తవ్యాలను ప్రణాళిక రూపొందించేందుకు, ఈ మహాసభలు వేదిక జరుగుతున్నాయి. ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి, 500 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు, రేపు 6 7 న భారీ ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుంది, ఈ సభకు ముఖ్య వ్యక్తి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సిహెచ్ నర్సింగ్ రావు గారు హాజరవుతారు, బహిరంగ సభను కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు విజ్ఞప్తి, మహాసభలకు భవిష్యత్తు ఉద్యమ లకు మీ వంతు ఆర్థిక ఆర్థిక సహాయం సహకారాలను అందించాలని విజ్ఞప్తి చేస్తు, జిల్లా రెండవ మహాసభ కి సిఐటియు ప్రతి కార్మికులు మద్దతు ఇవ్వాలని కోరారు.

## ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ముప్పిడి

**కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఏడాదికి 15 వేల ఆర్థిక సాయం**

**కొవ్వూరు నియోజకవర్గం లో 1336 మందికి రెండు కోట్లు లబ్ధి చేకూరింది.**

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ఆటో టాక్సీ మాక్సి,క్యాబ్ డ్రైవర్లకు ఆర్థిక సాయం అందించే ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు శనివారం ప్రారంభించారు. కూటమి నాయకులతో కలిసి శాసనసభ్యులు కొవ్వూరు ఆర్టీసీ బస్టాండ్ నుండి ర్యాలీగా బయలుదేరి లిటరరి క్లబ్ వరకు స్వయంగా ఆటో నడిపిన శాసనసభ్యులు ముప్పిడివెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఈ పథకం కింద ప్రతి ఆటో డ్రైవర్లకు ఏడాదికి 15 వేలు చొప్పున కూటమి ప్రభుత్వం అందిస్తుందని కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత సంక్షేమానికి పెద్దపీట వేసిందని గత ప్రభుత్వం ఒక చేత్తో పదివేలు ఇచ్చి మరో చేత్తో వేలు రూపాయలు వసూలు చేసేదని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. కొవ్వూరు నియోజకవర్గం లో నిరంతరం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కుటుంబ పోషణకు ఆటో నడిపే ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమాను కల్పించాలని ఆలోచనతో నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్ల అందరికీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు స్వయంగా ప్రమాద బీమాను చేయిస్తానని హామీ ఇవ్వడంతో ఆటో డ్రైవర్లు సంతోషాన్ని వ్యక్తపరిచారు అనంతరం కూటమి నాయకులతో కలిసి కోవురు నియోజవర్గంలో 1336 మంది లబ్ధిదారులకు . రెండు కోట్ల రూపాయల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వి లక్ష్మి ప్రవీణ,దిసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సూరపనేని చిన్ని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, ఎంపీపీ కాకర్ల నారాయుడు మద్దూరుసర్పంచ్ ఉప్పులూరి ముని రాజేంద్ర తెలుగుదేశం పార్టీ కొవ్వూరు పట్టణ అధ్యక్షులు దాయన రామకృష్ణ, బిజెపి మండల అధ్యక్షులు దేగల సునీత, జనసేన కొవ్వూరు మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు, తాళ్లపూడి మండల జనసేన అధ్యక్షులు గంట కృష్ణ, ఏ ఏం సి డైరెక్టర్లులు కొప్పాకు విజయకుమార్ జొన్న బాలకృష్ణ గంగమల్ల స్వామి. కొవ్వూరు ఎమ్మార్వో ఎం దుర్గాప్రసాద్ ఆటో యూనియన్ సభ్యులు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు



## ఉర్లలోవ సాగుదారుల ఉద్యమంతో స్పందించిన అధికారులు

**రావికమతం/ చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

రావికమతం మండలం కొమరి గ్రామంలో ఉర్లాలోవ రెవిన్యూ పరిధిలో సాగు దారులు సమావేశం కొమరి గ్రామంలో సాలం రాజబాబు అధ్యక్షత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న. కే గోవిందరావు మాట్లాడుతూ ఉర్లలో వ రెవెన్యూ పరిధిలో 350 మంది లబ్ధిదారులు.450 ఎకరాల భూమికి2012 సంవత్సరంలో ప్రభుత్వంతో పోరాడి పట్టాలు ఇచ్చారు. ఈ పట్టాల్లో జీడి మామిడి తోటలపై ఆధారపడి జీవిస్తున్నారు. 2013-13 సంవత్సరంలో ప్రభుత్వం డిజిటల్ వెబ్లాండ్ సిస్టన్ని తీసుకొచ్చింది. దీనివల్ల ఉ ర్లలో వ రెవెన్యూ వెబ్ లాండ్ రికార్డో నమోదు చేయలేదు. దీనివల్ల ప్రభుత్వం సంక్షేమ పథకాలు. అందడం లేదు బ్యాంకు రుణాలు ఇవ్వరు. రైతు భరోసా ఇవ్వరు. వ్యవసాయ ఎరువులు ఇవ్వరు. ఇటువంటి పరిస్థితుల్లో అనేక ఆందోళన చేయను ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం భూమ్ సిస్తులు కమిషన్ ఆదేశం మేరకు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ తేదీ 27-9-2025 జాయింట్ కలెక్టర్ గారు చైర్మన్గా. నర్సీపట్నం. అనకాపల్లి రెవిన్యూ డివిజన్ అధికారులతో పాటు. డిస్ట్రిక్ట్ సర్వేర్. అసిస్టెంట్ సర్వే. వి మాడుగులో ఎమ్మార్వో కమిటీ నెంబర్లుగా ఏర్పాటు చేశారు. దసరా అయిన వెంటనే. గ్రామసభ ఏర్పాటు చేసి. నెల రోజుల్లో సర్వే చేసి. రికార్డ్ తయారు చేసేందుకు. ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు.

ఇది సాగుదారులు విజయం. రానున్న కాలంలో సాగు దారులు ఐక్యంగా పోరాటం ద్వారా. పట్టాలో వెబ్ ప్లాంట్ రికార్డులో నమోదు అవుతున్నాయని సమావేశంలో కీ పోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి దేవుళ్ళు. గ్రామస్తులు పాల్గొన్నారు



## ఆటో డ్రైవర్ ల సేవలో ప్రభుత్వం

**చెక్కును అందించిన ఎమ్మెల్యే కె. ఎస్.ఎన్.ఎస్.రాజు**

**నియోజకవర్గంలో 2019 మంది ఆటో డ్రైవర్ లకు రూ. 3,02,8500లు లబ్ధి**

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

ఆటో రిక్షా, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి ప్రభుత్వ సహాయం కింద రూపాయల 15 వేల రూపాయలు చొప్పున నియోజకవర్గంలో 2019 మంది ఆటో డ్రైవర్లకు రూ. 3,02,85,000లు చెక్కును స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ హైస్కూల్ గ్రౌండ్ నుండి కొత్తూరు పంచాయతీ కార్యాలయం వరకు ఆటో లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే చెక్కును, ఆటో యూనియన్ నేతలకు అందజేశారు. ఆటో డ్రైవర్లను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా కార్మిక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంలో ముందుంటుందని తెలియజేశారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఏర్పాటు చేయడంతో ఆటో కార్మికులకు భరోసా కల్పించేందుకు ఏడాదికి రూ 15,000లు అందిస్తున్నట్లు తెలిపారు. కార్మికుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట గోవాడ సుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ జీ.వి సత్యనారాయణ (పెదబాబు), చోడవరం పిఏసిఎస్ అధ్యక్షుడు గూనూరు మూలునాయుడు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ గంగాధర్, మాజీ జడ్పిటిసి కనిశెట్టి మత్స రాజు, ప్రభుత్వాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**ఫ్యాప్టో (ఏపీ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య) డిమాండ్**

**ఫ్యాప్టో ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

ఉద్యోగ ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలు తక్షణమే పరిష్కరించాలంటూ ఫ్యాప్టో (ఏపీ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య) ఆధ్వర్యంలో శనివారం చోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి కొత్తూరు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం నేతలు మాట్లాడుతూ 12వ వేతన సవరణ ఆలస్యమైనందున 30% మధ్యంతర భృతి, 11వ వేతన సవరణ బకాయిలు, డి.ఏ బకాయిలు తక్షణమే చెల్లించాల్సిందిగాను, తదితర సమస్యలపై ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలపై ఈ నెల 7న 'చలో విజయవాడ' విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు తమరాన త్రినాధరావు, అనకాపల్లి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్ దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం. మహాలక్ష్మి నాయుడు, చోడవరం మండల శాఖ అధ్యక్షులు ఆర్.చిరంజీవి, ప్రధాన కార్యదర్శి కె. మల్లేశ్వరరావు, గౌరవాధ్యక్షులు గొల్లు శ్రీనివాసరావు, చీడికాడ మండల శాఖ అధ్యక్షులు జిపిఏ నాయుడు, బుచ్చయ్యపేట మండల శాఖ అధ్యక్షులు బి. శేషు కుమార్, యుటిఎఫ్ సంఘ బాధ్యులు పొలిమేర చంద్రరావు, జె పి ఎస్ కృష్ణ, ఎస్సీ ఎస్టీ సంఘ బాధ్యులు నందికొల్ల దేవుడు, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నుండి పి. సూర్యప్రకాష్, కామాక వెంకట్రావు పాల్గొన్నారు.





Congratulations to both of you 🥰

# పుకార్లకు ఫుల్‌స్టాప్

## నిశ్చితార్థం చేసుకున్న గీతగోవిందం జంట

కొంతకాలంగా ప్రేమలో ఉన్న విజయ్ దేవరకొండ, రష్మిక త్వరలో వివాహ బంధంలోకి అడుగు పెట్టనున్నారు. ఇరు కుటుంబాలు, కొద్దిమంది సన్నిహితుల సమక్షంలో హైదరాబాద్‌లో వీరి నిశ్చితార్థం శుక్రవారం జరిగినట్లు సమాచారం. ఇరువురి కుటుంబాలు పెళ్లి ఏర్పాట్లలో నిమగమవుతుండగా, ఫిబ్రవరిలో ఈ జంట పెళ్లి పీటలెక్కబోతుందని విశ్వసనీయ సమాచారం. ప్రముఖ సినీ, రాజకీయ, వ్యాపార రంగానికి చెందినవారంతా ఆ వివాహ వేడుకలో పాల్గనే అవకాశం ఉంది. విజయ్ దేవరకొండ, రష్మిక ఇప్పటికే కలిసి నటించిన గీతగోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాల ద్వారా రొమాంటిక్ కెమిస్ట్రీతో మిలియన్ల అభిమానులను ఆకట్టుకున్నారు. అప్పట్నుంచి వీరి జంటపై అభిమానుల్లో ఒక ప్రత్యేకమైన అటాచ్‌మెంట్ ఏర్పడింది. ఇప్పుడు వీరి వివాహం అధికారికమవుతుందన్న వార్తతో సోషల్ మీడియాలో అభిమానులు ఆనందంతో మునిగిపోయారు.

# పవన్‌తో మరోమారు దిల్‌రాజ్ సినిమా

టాలీవుడ్ లో మరో క్రేజీ కాంబినేషన్ కు రంగం సిద్ధమవుతోంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ దిల్ రాజు మరోసారి చేతులు కలపబోతున్నారు. వీరిద్దరి కాంబినేషన్లో వచ్చిన 'వకీల్ సాబ్' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు అదే ఫార్ములాను రిపీట్ చేస్తూ, మరో ప్రతిష్ఠాత్మక చిత్రాన్ని నిర్మించడానికి దిల్ రాజు సన్నాహాలు చేస్తున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, నిర్మాత దిల్ రాజు ఇటీవలే పవన్ కళ్యాణ్ డేట్స్ ను ఖరారు చేసుకున్నారు.'వకీల్ సాబ్' మాదిరిగానే, బలమైన సోషల్ మెసేజ్ తో పాటు, పవన్ కళ్యాణ్ మాస్ ఇమేజ్ కు, ఆయన అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉండేలా ఈ సినిమాను రూపొందించాలని ఆయన భావిస్తున్నారు. కమర్షియల్ అంశాలు పుష్కలంగా ఉంటూనే, కథలో ఒక సందేశం ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్ కోసం దిల్ రాజు ప్రస్తుతం సరైన కథ, దర్శకుడి కోసం అన్వేషణలో ఉన్నారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' రిలీజ్ కి రెడీ అవుతోంది. దిల్ రాజు సినిమా త్వరలోనే సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది. ఈ వార్త తెలియగానే పవర్ స్టార్ అభిమానుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి. 'వకీల్ సాబ్' వంటి మరొక పవర్-ప్యాక్డ్ పెర్ఫార్మెన్స్ ను తమ అభిమాన నటుడి నుంచి ఆశిస్తున్నారు.



# స్టార్ కిడ్స్ ఇబ్బందులు చెబితే నమ్మరు: జాన్వీ

నెపోటిజం, సినీ నేపథ్యం పదాలు ఇండస్ట్రీలో ఎప్పుడూ వినిపిస్తూనే ఉంటాయి. బయటి వ్యక్తులు పరిశ్రమలో గుర్తింపు తెచ్చుకోవడానికి ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కోవాలని స్టార్స్ సైతం అంగీకరిస్తుంటారు. తాజాగా ఈ అంశంపై జాన్వీకపూర్ ఓ చర్చలో మాట్లాడారు. బయట వ్యక్తుల కష్టాలు వినడానికి అందరూ ఆసక్తి చూపుతారని కానీ, ఇండస్ట్రీకి చెందినవారు ఇబ్బందులు పడుతున్నామంటే ఎవరూ వినరని తెలిపారు. 'ఇన్‌సైడర్ అవుట్‌సైడర్' చర్చలో పాల్గొన్న జాన్వీకపూర్ నటీనటులను బయట వ్యక్తులు, సినీ పరిశ్రమకు చెందినవారు అని విభజించడం తనకు ఇష్టం లేదన్నారు. బయట నుంచి పరిశ్రమకు వచ్చినవారితో ఇండస్ట్రీ వారి కష్టాలను పోల్చడం అన్యాయమని అన్నారు. స్టార్ కిడ్స్ ఇబ్బందులు చెప్పినా విడ్డూరంగా ఉంటాయి. వాటిని వినడానికి కూడా ఎవరూ ఆసక్తి చూపరు. అయినా ఇండస్ట్రీలో ఉన్న స్టార్ కిడ్స్ ఎవరూ కష్టాలు పడ్డామని చెప్పరు. ఎందుకంటే బయటి వారితో పోల్చితే వారికి లభించిన సౌకర్యాలకు వారెప్పుడూ కృతజ్ఞతతోనే ఉంటారు. అలాకాకుండా 'మేం ఇంత కష్టపడుతున్నాం' అని చెబితే ఎవరూ వినరు. బయటి నుంచి వచ్చిన వ్యక్తులు ఇండస్ట్రీలో గుర్తింపుతెచ్చుకోవాలంటే ఎన్నో పోరాటాలు చేయాలని నేనూ అంగీకరిస్తాను. ఆ పోరాటాలు స్టార్ కిడ్స్‌కు అర్థం కావని జాన్వీ తెలిపారు. శ్రీదేవి (÷సతిటiలతి) కుమార్తెగా వెండితెరకు పరిచయమై.. మంచి పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు జాన్వీకపూర్. ఉత్తరాదితో పాటు దక్షిణాదిలోనూ అవకాశాలు సొంతం చేసుకుంటున్నారు. వరుణ్ ధావన్‌తో కలిసి ఆమె నటించిన 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది.



# దూకుడు మీదున్న ధనుష్

ఈ ఏడాది సౌత్ హీరోల నుంచి వరుస సినిమాలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. అదే తరహాలో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటుడు ధనుష్ కూడా హిట్ ఫట్ తో సంబంధం లేకుండా తన సినిమాలతో జెట్ స్పీడ్‌లో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే కుబేర, ఇడ్లీ కొట్టు సినిమాలను ఈ ఏడాదిలోనే రిలీజ్ చేసిన ధనుష్, వీటి తర్వాత కూడా వెనక్కి తగ్గకుండా మరిన్ని ప్రాజెక్టులను రెడీ చేస్తున్నాడు. బాలీవుడ్‌లో తన మరో సినిమా తేరే ఇష్క్ మైన్స్ ÷నైల్ స్టేజ్‌కి చేరుకుంది. ఈ చిత్రం నవంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. తమిళ సినిమాలతో పాటు హిందీ సినిమాల్లో కూడా తనకంటూ ఓ ప్రత్యేకమైన మార్కెట్ ఉన్న ధనుష్, ఈ మూవీతో బాలీవుడ్ ఆడియన్స్‌ను మళ్లీ ఆకట్టుకోబోతున్నాడు. ఇక ఈ సినిమా తర్వాత ఎక్కువ గ్యాప్ లేకుండానే తన 54వ సినిమా కూడా థియేటర్లలోకి రానుంది. దర్శకుడు విగ్నేష్ రాజా తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్ట్ షూటింగ్ ఇటీవలే పూర్తి అయ్యింది. అందువల్లే ఫిబ్రవరి 2026 లో ఈ సినిమా రిలీజ్ చేయాలని మేకర్స్ ఇప్పటికే నిర్ణయించుకున్నారని సమాచారం. ఇలా వరుస సినిమాలను ఎ÷-లాన్ చేస్తూ, రిలీజ్ చేసేందుకు సిద్ధం అవుతున్న ధనుష్ తన కెరీర్ పేస్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. ఒకేసారి తమిళం, హిందీ సినిమాలు చేస్తూ, విభిన్న జానర్స్‌లో ప్రేక్షకులను అలరించే ప్రయత్నం చేస్తున్న ధనుష్ రాబోయే నెలల్లో ఫ్యాన్స్‌కి నిజంగానే ఫుల్ మాస్ ట్రీట్ ఇవ్వబోతున్నాడు

